


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 20 • పేజీలు : 8 • ఆదివారం 20 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## 4 నెలల సమయం ఇవ్వండి

**- జూడాలతో బెంగాల్ సీఎం**



**కోల్‌కతా,అక్టోబరు 19 :** పశ్చిమ బెంగాల్‌లోని ఆర్‌జీ కర్ ప్రభుత్వ ఆసుపత్రి ఘటనలో న్యాయం చేకూర్చాలని, తమ డిమాండ్లు నెరవేర్చాలని జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతోంది.కాగా ఈ విషయంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మిగతా 7లో

## మళ్లీ బాంబు బెదిరింపులు

**- ఈ సారి ఏకంగా 20 విమానాలకు..**



**న్యూఢిల్లీ,అక్టోబరు 19 :** విమానాలకు బాంబు బెదిరింపుల ట్రెండ్ కొనసాగుతోంది. శనివారం భారతీయ విమానయాన సంస్థలకు చెందిన 20కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులు భద్రతా ఏజెన్సీలలో భయాందోళనలను సృష్టిం చాయి. విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. ఎయిర్ ఇండియా, ఇండిగో, మిగతా 7లో

## సిన్వర్ హతంతో పెద్ద నష్టమే



- అయినా హమాస్ పోరాటం ఆగదు..
- ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ

**టెహ్రాన్,అక్టోబరు 19 :** హమాస్ మిలిటెంట్ సంస్థ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ దళాలు హతమార్చడంపై మిగతా 7లో

# దేవతల రాజధాని అమరావతి





- అమరావతి చరిత్రను తిరగ రాస్తున్నాం...
- రాజధాని కలను సాకారం చేస్తున్నాం..
- అమరావతిలో రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం
- గతంలో తెదేపా హయాంలో రూ.160 కోట్లతో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు
- వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఆర్‌డీఏ పనులను నిలిపేత
- రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం..
- రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి
- విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం..
- రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అభినందించిన సీఎం

**సిఆర్‌డిఎ పనులను ప్రారంభించిన సిఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి,అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక):** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారం భించారు. సీఆర్‌డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండ రాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహిం చారు.రూ.160 కోట్లతో గతంలో తెదేపా హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైకాపా మిగతా 7లో

## సీనియర్ సిటిజన్లకు ఊరట..

- జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ
- వాటర్ బాటిళ్లు, నోట్‌బుక్స్‌పై జిఎస్టీ తగ్గింపునకు సుముఖం
- సీనియర్ సిటిజన్ల బీమా పాలసీలపై జిఎస్టీ మినహాయింపు..
- చేతి వాచ్‌లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంపు
- రూ.5 లక్షల కవరేజీ దాటితే 18 శాతం జీఎస్టీ విధింపు



**న్యూఢిల్లీ, అక్టోబరు 19 :** జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించాలని నిర్ణయించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్స్ వంటి వస్తువులు ఈ జాబితాలో ఉన్నాయి. అదే సమయంలో ఖరీదైన షూస్, చేతి వాచీలపై పన్ను పెంచాలని ప్రతిపాదించనుంది. బిహార్ మిగతా 7లో

## శారదాపీఠానికి ఎపి ప్రభుత్వం భారీ షాక్

**- శారదాపీఠానికి ఇచ్చిన భూములు వెనక్కి.. - అనుమతిని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ**



**అమరావతి,అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక) :** విశాఖ శారదా పీఠంకు గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలం విషయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ శారదా పీఠంకు ఇచ్చిన స్థలం అనుమతిని రద్దు చేస్తూ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల మిగతా 7లో

## గత ఐదేళ్లలో ఎపి దివాళా



- మద్యం విధానాలతో దోచుకున్న జగన్
- మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి,అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక):** ఐదేళ్లపాటు అన్ని రంగాలను దోపిడీ చేసి అప్పులు చేసిన మాజీ సెం జగన్ మిగతా 7లో

## నీటి నుంచి బయటపడని చెన్నై వాసులు



- సుమారు 500 కుటుంబాలు వాననీటిలోనే..
- మూడు రోజులుగా వాననీటిలోనే స్థానికులు అవస్థలు

**చెన్నై,అక్టోబర్ 19 :** నగరంలో, శివారు ప్రాంతాల్లో కుండపోత వర్షం ఆగి మూడు రోజులు దాటినా శివారు ప్రాంతాల్లోని వారంతా ఇంకా జల దిగ్బంధంలో ఉన్నారు. కార్పొరేషన్ అధికారుల సమాచారం మేరకు శివారు ప్రాంతాల్లో సుమారు 500 కుటుంబాలు మిగతా 7లో

## కడప జిల్లాలో దారుణం



- ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ దాడి
- కాలిన గాయాలతో యువతికి రిమ్స్‌లో చికిత్స
- నిప్పంటించి పరారైన యువకుడు
- ఘటనపై ఆరా తీసిన సిఎం చంద్రబాబు

7లో

## గ్రామాల్లో వైద్యం ఎక్కడ..?

- లిక్కర్, ఇసుక స్కాంలో నిండా మునిగారు..
- రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ కుప్పకూలిపోయింది..
- ఇప్పటికే దెబ్బతిన్న 104,108 వ్యవస్థలు
- వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



**అమరావతి,అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ కుప్పకూలిపోయిందనడానికి విజయనగరం జిల్లా గుర్ల మిగతా 7లో

## తిరుమల బ్రేక్ దర్శనాలకు వెసులుబాటు



- ఎమ్మెల్యేల నుంచి రోజుకు రెండు సిఫారసు లేఖలకు అనుమతి
- వీఐపీ బ్రేక్ దర్శనాల పరిమితిని పెంచాలని సిఎం నిర్ణయం..
- శ్రీవారి భక్తులు,ఎమ్మెల్యేలకు గుడ్‌న్యూస్ చెప్పిన చంద్రబాబు

**అమరావతి,అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక):** తిరుమలలో శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాలపై ఎమ్మెల్యేలకు వెసలుబాటు కలిగింది. సిఫారసు లేఖలపై ఇచ్చే వీఐపీ బ్రేక్ దర్శనాల పరిమితిని పెంచాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేల మిగతా 7లో

## భారంగా విద్యుత్ బిల్లులు!



- విద్యుత్ ఛార్జీల నియంత్రణ ఏదీ..
- ట్రూ అప్ ఛార్జీలపై పొంతన లేని ప్రకటనలు
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- బిల్లుల భారం తగ్గించడం గాక పెనుభారం మోపుతున్న ప్రభుత్వం

**అమరావతి,అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక):** విద్యుత్ చార్జీలు నియంత్రిస్తాం, విద్యుత్ బిల్లుల భారం తగిస్తాం అని ఉమ్మడి మిగతా 7లో

## పేదలకు మేలు జరిగేలా మా అడుగులు



- త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబానిది..
- దోపిడీ చేసిన చరిత్ర కెసిఆర్ కుటుటంబానిది
- హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది
- ప్రధాని పదవులను త్యాగం చేసిన సోనియా,రాహుల్
- రాజీవ్ సద్భావనా యాత్రలో సిఎం రేవంత్ నిప్పులు

**హైదరాబాద్,అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక):** తెలంగాణను దోపిడీ చేసిన చరిత్రి కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ మిగతా 7లో



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు


# ఆధిపత్యం

ప్రపంచంలోనే అతిపెద్దదైన పసిఫిక్ సముద్రంపై ఆధిపత్యానికి అగ్రరాజ్యాలన్నీ తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాయి.వాటిల్లో చైనా,అమెరికా,జపాన్ ముఖ్యమైనవి.అమెరికా–చైనా మధ్య సాగుతున్న పోరులో పసిఫిక్ సంబంధాలు కీలకమైనవి.సామ్రాజ్య కాంక్షతో రగిలిపోతున్న చైనా మిగిలిన దేశాలతో పాటు ఇండియాను ఇబ్బంది పెట్టడానికి శత విధాలా ప్రయత్నం చేస్తోంది. చైనా వైఖరి వల్ల విసిగిపోయిన దేశాలన్నీ క్రమంగా ఏకమవుతున్నాయి.భారత్ –చైనా సరిహద్దు వివాదం తీవ్రంగా సాగుతూనే ఉంది.అమెరికాలో జో బైడెన్ ప్రభుత్వం వీటిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టింది.చైనా వేసే ప్రతి అడుగునూ అమెరికా నిశితంగా పరిశీలిస్తోంది.చైనాకు చెక్ పెట్టడానికి సరికొత్త వ్యూహ రచనలు ఆరంభించింది. అందులో భాగంగా,ఇండో–పసిఫిక్ ప్రాంతంలో ఉన్న తమ మిత్ర దేశాలతో కలిసి ముందుకు వెళ్ళడానికి పథక రచన చేస్తోంది. ఇండియా –చైనా మధ్య రగులుకున్న వివాదాలు చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కారం కావాలని కోరుకుంటోంది.ఈ అంశంలో తమ సంపూర్ణ సహకారం అందిస్తామని అమెరికా ప్రభుత్వం మాట ఇచ్చింది.డోనాల్డ్ ట్రంప్ పరిపాలనా కాలంలో చైనా – అమెరికా మధ్య బంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చైనాతో బైడెన్ ఎలా ప్రవర్తిస్తారు,ప్రస్తుతం ఉన్న మిత్రదేశాలతో సమన్వయం చేసుకుంటూ ఎలా ముందుకు సాగుతారు...అని ప్రపంచ దేశాలన్నీ చాలా ఆసక్తిగా చూస్తున్నాయి. బైడెన్ ప్రవృత్తి ట్రంప్ కు పూర్తి భిన్నం.గతంలో వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలోనూ బైడెన్ చైనాతో దూకుడుగా ప్రవర్తించలేదు. ఇప్పుడు అధ్యక్ష స్థానంలో వున్నారు.తమ దేశాన్ని అగ్రరాజ్యంగా నిలుపుకోవాల్సిన బాధ్యత ఆయనదే.తనదైన శైలిలో చైనాను ఎదుర్కుంటారని భావించాలి.బైడెన్ మొదటి నుంచీ భారత్ పై ప్రత్యేకమైన అభిమానంతో ఉన్నారు.ఇండో – పసిఫిక్ అంశంలోనూ ఆయన ఇండియాతోనే ఉంటారని చెప్పవచ్చు.పసిఫిక్ సముద్రం ప్రపంచంలోనే అతిపెద్దది.భూమిపై 32శాతం వ్యాపించి వుంది.ప్రపంచంలోని సముద్రాల వాటాలో దాదాపు సగం వంతు ఆధిపత్యం దీనిదే.ఆర్థిక వనరులు అత్యధికంగా ఈ సముద్రంలో ఉన్నాయి.ఖనిజ సంపద, పెట్రోలియం,సహజవాయువుతో పాటు చేపల పరిశ్రమకు ఇది గొప్ప మూలాధారం.ముత్యాలు కూడా పెద్ద ఎత్తున ఉన్నాయి.సహజంగా సముద్రాలను 'రత్న గర్భ' అంటారు.అత్యంత విలువైన ఆర్థిక వనరులు సముద్రంలో ఉంటాయి. రత్నాలు, వజ్రాలు వంటివి ఎన్నో సముద్రంలో నిక్షిప్తమై ఉంటాయి. సంపద,వాణిజ్యం,రవాణా,యుద్ధం మొదలైన విషయాలను దృష్టిలో పెట్టుకొని,సముద్రాలపై ఆధిపత్యం కోసం దేశాలన్నీ పోటీపడుతుంటాయి.ఇటు దేశీయంగానూ,అటు అంతర్జాతీయంగానూ సముద్రాల్లో వాటా అత్యంత కీలకం. సముద్రాలన్నింటిలో భౌగోళికంగా కూడా పసిఫిక్ సముద్రం అత్యంత కీలకం. ప్రస్తుతం ఇండో–పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుతమైన వాతావరణం లేదు. చైనా తన ఆధిపత్యాన్ని చాటుకోడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తోంది.పెద్ద ఎత్తున సైన్యాన్ని దింపుతోంది.దక్షిణం వైపు జలలాన్నీ తమవే అంటోంది.ఈ సముద్రంపై సంపూర్ణమైన సార్వభౌమాధికారం తమకే ఉందని చైనా అభిప్రాయం. తూర్పు వైపు కూడా జపాన్ –చైనా మధ్య వివాదం నడుస్తోంది. వియత్నాం, మలేసియా, ఫిలిప్పీన్స్, బ్రూనై,తైవాన్ దేశాలు చైనా వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాయి.ఇండో –పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుతమైన,ప్రశాంతమైన వాతావరణం ఏర్పరచడానికి భారత్,అమెరికా,ఆస్ట్రేలియా, జపాన్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయి.ఈ నాలుగు చైనాను నిలువరించడానికి వ్యూహాత్మక భాగస్వాములుగా మారాయి.దీన్ని క్వాడ్రి లేటరల్ సెక్యూరిటీ డైలాగ్ అంటారు.చైనా పొరుగుదేశాలన్నింటినీ బెదిరించడమే విధానంగా పెట్టుకుంది.దీని వల్ల ఇవన్నీ ఏకమవుతున్నాయి.ఈ దేశాల సంఖ్య క్రమంగా పెరిగే అవకాశం ఉంది.పసిఫిక్ అంటే ప్రశాంతమైన, అని అర్థం.ప్రశాంతమైన ఈ సముద్రం చుట్టూ అశాంతి సృష్టించడానికి చైనా కంకణం కట్టుకుంది.సముద్రాలు సహజ వనరులు.వీటిపై ఏఏ దేశాల వాటా ఎంత అనేది ఇంకా చర్చనీయాంశమే.ఇండో– పసిఫిక్ అంశం కొలిక్కిరావాల్సిన అవసరం ఉంది.దేశ భద్రతకు కూడా ఇది చాలా ముఖ్యం.మన ప్రభుత్వ విధానాలే ఫలితాలను ప్రభావితం చేస్తాయి.శాంతి స్థాపన జరిగేంత వరకూ విరామం ఎరుగక కృషి చేయాల్సిన బాధ్యత పాలకులదే. ఇటువంటి అత్యంత సున్నితమైన, కీలకమైన అంశాల్లో మన వ్యవహార శైలి మనల్ని రక్షిస్తుంది.

# భయపెడుతున్న బియ్యం.. దెయ్యం..

గత కొంతకాలంగా పెరిగిన ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. దీంతో పెరిగిన ధరలతో పాటు ఇతర కుటుంబ వ్యయాలతో మొత్తం కుటుంబ బడ్జెట్ తలకిందులవుతుందని సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. గత కొంత కాలంగా చక్కెర, పప్పులు, కూరగాయల ధరలు అమాంతం పెరిగి పోయాయి. నేడు వీటికి తోడు బియ్యం ధరలు కూడా పెరిగి సామాన్యుడ్ని భయపెడుతున్నాయి.దీంతో పెరిగిన ధరలతో సామాన్యుడి నోట మాట రావడం లేదు. గత కొంత కాలంగా బియ్యం ధరలు అమాంతం పెరిగి పోయినా పట్టించుకునే నాధుడు లేడని ప్రతి పక్షాలతో పాటు ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. సామాన్యులకి ఇబ్బంది కలిగేలా బియ్యం ధరలు వరుసగా పెరుగడంతో వారు బెంబేలెత్తిపోతున్నారు. గత ఏడాది బియ్యం ధరలు 55 రూపాయలు లోపే ఉండగా అవి అలా.. పెరుగుతూ ఇప్పుడు 70 రూపాయల వరకు చేరుకున్నాయి. సన్న బియ్యంలో సోనామసూరి, అలాగే గిద్ద మసూరి రకం బియ్యం, అలాగే పూర్తిగా సన్నని రకాలు, కర్నూలు రకాల బియ్యం కొని తినాలంటే కచ్చితంగా కిలోకి 70 రూపాయలు పెట్టాల్సి వస్తుంది. అలాగే ఇతర సన్న బియ్యం రకాలు కొనాలనుకుంటే అవి కూడా 60 రూపాయలు పైనే ఉన్నాయి. ఇక జీలకర్ర సన్నాలు, అలాగే మరింత పోలిష్ సన్న బియ్యం ప్రస్తుతం మార్కెట్ లో కిలో రూ.67 నుంచి 75 రూపాయల వరకూ పలుకుతున్నాయి. ఇలా కిలో బియ్యం 67 రూపాయలు నుంచి 75 రూపాయలకు కొనుగోలు చేసుకునే పరిస్థితులు దాపురించడం వల్ల 26 కిలోల బియ్యం బస్తాకు కనీసంగా 1600 రూపాయల నుంచి 1700 రూపాయల వరకు వెచ్చించాల్సి వస్తోంది. గతంలో 1300 రూపాయల నుంచి 1500 రూపాయలు పలికిన 25 కిలోలు, 26 కిలోలు బస్తాలు ప్రస్తుతం 1600, 1700 పైనే పెరగడంతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో బియ్యం ఎక్కడా కొనేటట్లు , తినేటట్లు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో బియ్యం ధరలు ఇలా పెరిగి పోవడం, ఎక్కడ చూసినా కాస్త మంచి బియ్యాన్ని 65 రూపాయల నుంచి 70 రూపా



యల వరకు కొనే పరిస్థితులు రావడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కాస్త మంచి రకం బియ్యం 50 రూపాయల నుంచి 57 రూపాయల వరకు పలికేవి. కానీ నేడు అవే బియ్యానికి అదనంగా కిలోకు 15 రూపాయలు చెల్లించాల్సి వస్తుందని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి స్థితిలో అసలు ఈ బియ్యం ధరలను నియంత్రించే నాధుడే లేడా అని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో వరి పంటకు కొదువ లేదు.. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో తూర్పు గోదావరి. పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు లాంటి జిల్లాల్లోనే వరి పంట దిగుబడి ఎప్పుడూ ఎక్కువగానే ఉంటుంది. అయితే దిగుబడి ఉన్నా బియ్యం ధరలు ఎందుకు పెరుగుతున్నాయని ప్రతిపక్షాలు సైతం విమర్శిస్తున్నాయి.. ముఖ్యంగా ఉభయ రాష్ట్రాలలో దళారి వ్యవస్థ బాగా పెరిగి పోయిందని , ఆ కారణంగానే బియ్యం ధరలు అమాంతం పెరిగి పోతున్నాయని వారంటున్నారు. మరో పక్క ఉన్న నిల్వలను దాచి, కృత్రిమ కొరతను సృష్టించి మిల్లర్లు, దళారులు ఇలా బియ్యం ధరలు పెంచేస్తున్నారన్న విమర్శ కూడా ఉంది.. ఇలా ఎప్పటికప్పుడు ధరలను పెంచేసే మిల్లర్లను, దళారులను అరికట్టనేలేమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. వరి పంట సమృద్ధిగా పండే తెలుగు రాష్ట్రాలలో బియ్యానికి ఇలాంటి పరిస్థితి దాపురించడమేమిటని కూడా ప్రశ్నిస్తున్నారు. అలాగే గతంలో 25 కిలోల బియ్యం బస్తాలే మార్కెట్లో అందుబాటులో ఉండేవి. అప్పుడు ఆయా బస్తాలకనుగుణంగా మిల్లర్లు పన్ను చెల్లించేవారు. అయితే 26 కిలోల బస్తాలకు కేంద్రం గతంలో పన్ను మినహాయింపునిచ్చింది.. దీంతో మిల్లర్లంతా 26 కిలోలను మార్కెట్లోకి విడుదల చేసి, ఆ పన్ను భారం నుంచి మినహాయింపు పొందుతూ, దానికనుగుణంగా ధరలను తగ్గించకపోగా ధరలను అమాంతం పెంచేస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఒకప్పుడు దిగువ మధ్యతరగతి వారు, మధ్యతరగతి వారు, ఉన్నత వర్గాల వారు ఎవరికి వారు కొనుగోలు చేసుకోవడానికి వీలుగా బియ్యం ధరలు ఉండేవి. అంతేకాదు, ఆయా ధరలకనుగుణంగా నాణ్యత ఉండేది. కానీ నేడా పరిస్థితి లేదు.. 60 రూపాయలు వెచ్చించి బియ్యాన్ని కొనుగోలు చేసిన వాటిలో నాణ్యత ఉండడం లేదని ప్రజలు వాపోతున్నారు. అలాగే అధికారుల్లో లోపించిన నిజాయితీ కూడా ఇలా బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు పెరిగి పోవడానికి కారణంగా ఉంది. ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులు ధరల మీద నిఘా పెట్టక పోవడం, ఎక్కువ ధరలకు అమ్మే మిల్లర్లు, దళారులను శిక్షించక పోవడం లాంటి కారణాలు కూడా ఇలా ధరలు పెరిగి పోవడానికి కారణంగా తెలుస్తోంది. ముఖ్యంగా బహిరంగ మార్కెట్లో ఏ బియ్యాన్ని ఎంత ధరకు అమ్మాలనే అంశాన్ని ఆయా మిల్లర్లు శాసించే స్థాయికి వెళ్ళడం వెనుక అవినీతి అధికారుల పాత్ర ఉందన్నది నిర్వివాదాంశం.. దీనికి తోడు ఈ విషయాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చూసీ చూడనట్టు వ్యవహరించడం కూడా అవినీతి అధికారులకు, మిల్లర్లకు, దళారులకు బలంగా మారిందని వెంటనే ఇలాంటి పరిస్థితుల నుంచి ప్రజలను రక్షించాల్సిన అవసరం ఉందని ప్రతి పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇలా అడ్డూ అదుపూ లేకుండా బియ్యం ధరలు పెంచేస్తుండడంతో , రాబోయే రోజుల్లో కిలో బియ్యం ధర వంద రూపాయలకు వెళ్ళినా ఆశ్చర్య పడాల్సిన అవసరం ఉండదు. కనుక ఇప్పటికైనా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత శాఖా మంత్రులు, నేతలు కల్పించుకుని బియ్యం ధరలను అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దాసరి దుర్గా ప్రసాద్

# పౌష్టకాహారంతో ఎముకలకు పటుత్వం

**అక్టోబర్ 20... బోలు ఎముకల వ్యాధి దినం**

ఆధునిక సమాజంలో ఎన్నో వ్యాధులు మానవుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయి. బలవర్ధక మైన ఆహారం తీసుకోక పోవడంతో శరీరంలో శక్తి క్షీణించడమే కాకుండా, ఎముకల పటుత్వం కూడా కోల్పోయే పరిస్థితి వస్తుంది. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తు తున్నాయి. ముఖ్యంగా అస్టియో పొరోసిస్ (బోలు ఎముకలు) వ్యాధి సంక్రమిస్తుంది. ఆహారపు అలవాట్లు, చెడు వ్యసనాల కారణంగా శరీరంలోని ఎముకలు పెళుసుగా మారి పలువురు ప్రమాదానికి లోనవు తున్నారు. ఎక్కువగా వృద్ధులకు వచ్చే ఈ వ్యాధి ప్రస్తుతం యువకుల్లోనూ కనిపిస్తున్నది. ప్రత్యేకించి మహిళల్లో ఈ వ్యాధిగ్రస్థులు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒక్కోసారి ఈ వ్యాధి మరణానికి కూడా దారి తీస్తుంది. ఈ నేపథ్యంతో ఆస్టియో పొరోసిస్ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగించేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రతిఏటా అక్టోబరు 20వ తేదీన ప్రపంచ ఆస్టియో పొరోసిస్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక పనిముట్లు అందుబాటు లోకి రావటంతో శారీరక శ్రమ తగ్గింది. దీనికితోడు బలవర్ధకమైన ఆహారం తీసుకునే పరిస్థితి లేదు. వ్యాధిపై అవగాహన లేక పోవడంతో వ్యాధిగ్రస్థుల సంఖ్య నానాటికీ పెరుగు తున్నది. ఈ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు లేకపోవడంతో కొందరు మంచానికే పరిమితం అవుతున్నారు. 80 శాతం మహిళలు, 20 శాతం పురుషుల్లో కనిపిస్తున్న ఈ బోలు వ్యాధి (ఆస్టియో పొరోసిస్) అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 50%–%60 ఏళ్లల్లో కనిపించే బోలు వ్యాధి ఇప్పుడు 30 ఏళ్ల వారిలోనూ ఉండటం గమనార్హం. వృద్ధుల్లో ప్రధాన సమస్యగా ఉన్న ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. చిన్నతనం నుంచి కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తరచుగా తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి నుంచి ఉపశ మనం పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా మహిళల్లో వస్తుంది. 45 ఏళ్లు పైబడిన మహిళలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు. విటమిన్ డీ లోపం, కాల్షియం




తక్కువగా తీసుకోవడం, రుతు స్రావం తొందరగా ఆగిపోవడం, జన్యు పరమైన కారణాలు, రోగ నిర్ధారణ నియమాలు లేకపోవడం, ఎముకల ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం వంటి కారణాల వల్ల మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. థైరాయిడ్ కారణంగా కూడా దీని ప్రభావం ఎముకల సాంద్రతపై కూడా పడుతోంది. సూర్యరశ్మి తగలక పోవడం, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, విటమిన్ 'డి'కొరత, స్టెరాయిడ్స్ వాడటం తదితర కారణాలతో ఇది వస్తుంది. సూర్యకాంతిలో గడిపే సమయం తక్కువగా ఉండడంతో మహిళలు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారికి సూర్యరశ్మి తగలక పోవటం, ఏసీలోనే ఎక్కువ సేపు గడపటం వల్ల కూడా ఆస్టియో పొరోసిస్ వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గతంలో లాగా శారీరక శ్రమ తగ్గింది. ఇందు వల్ల గ్రామీణ ప్రాంతాల వారు కూడా ఈ వ్యాధికి ఎక్కువగా గురవు తున్నారు. ఉదర సంబంధమైన వ్యాధులు ఉన్న వారిలో బోలు వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. సరైన పోషకాహారం తీసుకోక పోవడం, హైపో థైరాయి డిజం, హైపర్ థైరాయిడిజం, చిన్న వయసులోనే గర్భసంచి ఆపరేషన్ చేయించు కోవడం, కేన్సర్ చికిత్సలో భాగంగా కీమోథెరపి చేయించడం, బక్కపలుచగా ఉండటం, శారీరక శ్రమ లేక పోవడం, రొమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వారిలోనూ బోలు వ్యాధి కనిపిస్తుంది. బోలు వ్యాధి ఉంటే తుంటి ఎముక, వెన్నుపూస, మణికట్టులు చిన్నచిన్న దెబ్బలకే విరిగి పోతుంటాయి. గతుకుల రోడ్లలో వేగంగా వెళ్లడం, సడన్‌గా బ్రేక్ వేసినప్పుడు ఎముకలు విరిగి పోతుంటాయి. బోలు ఎముకలు వల్ల తీవ్రంగా నీరసం వస్తుంది. విరిగిన వెన్నుపూస, ఎముకల వల్ల తీవ్ర నొప్పి, పెరుగుదల తగ్గడం, శరీరం వంగిపోవడం, నడవలేని పరిస్థితి, మనిషి కదలిక మందగించడం తదితరాలు. ఎముకల పటిష్టతకు కాల్షియం ఉండే ఆహార పదార్థాలతో పాటు మీగడ తీసిన పాలు, జున్ను తీసుకుంటే ఎంతో మేలు. ఉడక బెట్టిన బచ్చలికూర, బీన్స్, పచ్చి క్యాబేజీ, పచ్చి క్యారెట్, ఉడకబెట్టిన క్యాలీఫ్లవర్ తీసు కోవాలి. ఉడక బెట్టిన బెండ, బటానీలు, సోయాబీన్స్, ఉడక బెట్టిన పాలకూర, స్వీట్ పొటాటో తరచూ తీసుకోవాలి. ఖర్జూరం, కమలాలు, బొప్పాయి, బ్లాక్ బెర్రీలు తరచూ తీసుకోవాలి. బాదం పప్పు, ఎండబెట్టిన నువ్వులు, గుడ్లు తీసుకుంటే ఎముకల పటిష్టత పెరుగుతుంది. ప్రధానంగా జీవనశైలిలో తప్పనిసరిగా మార్పులు చేసుకోవాలి. వ్యాధిపై అవగాహన పెంచుకుని జాగ్రత్త పడాలి. వ్యాధికి గురి కాకుండా మంచి పౌష్టికా హారాన్ని తీసుకోవాలి. యువతీ యువకులు మద్యపానం, ధూమ పానానికి దూరంగా ఉండాలి. తక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. వ్యాధిగ్రస్థులు దృఢమైన ఎముకల కోసం, పగుళ్ల నివారణ కోసం కాల్షియం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. తృణ ధాన్యాలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఎముకల సాంద్రత తగ్గిపోవడాన్ని నివారించే మందులు ప్రస్తుతం ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఈస్ట్రోజన్, హార్మోన్ చికిత్సలు కూడా ప్రస్తుతం అందుబాటు లోకి వచ్చాయి. ఇంజక్షన్లతో పాటు మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. 45 ఏళ్ల పైబడ్డ వారు తప్పని సరిగా ఎముకల పరీక్ష చేయించు కోవాలి. చిన్నతనం నుంచే కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తులో సమస్యలు రావు. ఆహార నియమాలు తప్పని సరిగా పాటించాలి. వ్యాధిపై నిర్లక్ష్యం వద్దు. వ్యాధిపై అవగాహన పెంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు ఎముకల పటుత్వ పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని త్వరగా గుర్తించి, చికిత్స చేయించు కోవాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల...



# "శుద్ధాంతరంగులు-శుక,హనుమంతులు

పరిశుద్ధమైన మనసు కలవారిపై కామ క్రోధాది అరిషడ్వర్గాల ప్రభావం ఉండదని శాస్త్ర వచనం.అరిషడ్వర్గాలను జయించిన వారిని జితేంద్రియులు అంటారు. అలాంటి జితేంద్రియులలో ప్రసిద్ధ పురుషులు ఇద్దరు మనకు రామాయణ, భారత, భాగవతాలలో దర్శ నమిస్తారు. వారే వాతాత్మజుడైన హను మంతుడు, వ్యాసాత్మజుడైన శుక మునీంద్రుడు. " ఆడుదాని చూడ నర్థంబు చూడగ బ్రహ్మకైన పుట్టు రిమ్మ తెగులు" అంటూ వేమన కవి స్త్రీ , ధన వ్యామోహాలకు లోనుకాని వారు చాలా అరుదు అంటూ తీర్పరించారు. అయితే మహనీయులు అలాంటి వ్యామోహాలకు అతీతులు. రామాయణంలోని సుందర కాండలో సీతాదేవిని అన్వేషిస్తూ రావణుని అంతఃపురంలో ప్రవేశించిన హనుమకు రావణుని వైభవం, ఐశ్వర్యం, విలా సాలు, అక్కడి చిత్ర విచిత్రములై నోరూరిస్తున్న ఆహార పానీయాలేకాక, రావణుడు వరించిన, అతడిని వరించిన ఎందరెందరో యక్ష , గంధర్వ, అప్సర, మానవ, రాక్షస కాంతలు వివిధ భంగిమలలో నిశి రాత్రి వేళ నిద్రా పరవశ అశీలై అస్తవ్యస్త వస్త్రాభరణాలతో పడుకొని ఉండి దర్శనమిస్తారు. ఆలంకాపుర ధన వైభవం,ఆ సుందరీమణుల రూపవి లాసాలు ఆంజనేయుని మనసును ఏ మాత్రం చలింప చేయలేదు. ఆ క్షణంలో ఆయన ఇలా ఆలోచించాడట. "ప రదారావరోధస్య ప్రసుప్తస్య నిరీక్షణమ్ / ఇదంఖలు మమా త్యర్థం ధర్మలోపం కరిష్యతి/ నహిమే పరదారాణాం దృష్టి ర్విషయ వర్తినీ/ అయం దాత్ర మయా దృష్టః పరదారా పరిగ్రహ ". అయ్యో ! నిద్రిస్తున్న పర స్త్రీలను చూడడం అనే ఈ చర్య పాప హేతువు కదా! నా దృష్టి పరస్త్రీ సుఖాదులందు లగ్నం కాకపో యినప్పటికీ నేనిక్కడ రావణుడు తన స్త్రీలతో శయనించుట చూచాను. ఇది తప్పు కాదా ?" అనుకొన్నాడట. అలా గ ఆత్మ శోధన చేసుకొని తన పని ధర్మ విరుద్ధం కాదని ఇలా నిర్ణయించుకొం టాడు. " కామం దృష్ట్వా మయా సర్వా విశ్వస్తా రావణ ప్రియః / నహిమే మన సః కించిద్వైకృత్య ముప పద్యతే/ మనోహి హేతు సర్వేషామింద్రియాణాం ప్రవర్తనే / శుభాశుభ స్వవస్థాసు తచ్చమే సు వ్యవస్థితమ్ ". రావణుని విశ్వాస పా త్రులైన భార్యలందరినీ చూచినప్పటికీ నా మనస్సు ఎలాంటి వికారాన్నీ పొంద లేదు. మంచి పని కానీ, చెడు పనిని కా నీ చేయడానికి సకలేంద్రియాలనూ ప్రవ ర్తింప చేసేది మనస్సు. కానీ, నా మన స్సు ఎంత మాత్రం చెదరక కుదురుగా నే ఉంది. సీతాదేవిని స్త్రీలలోనే వెదక వలసి ఉంది. కనుక నేను చాలా పరిశు ద్ధమైన మనస్సుతో ఇక్కడ వెదుకుతు న్నాను. అందుకే నా మనసు వేరే మార్గ ములో తప్పుగా ప్రవర్తించడం లేదు. క నుక ఇలానే జానకీ మాత అన్వేషణా ప్రయత్నాన్ని కొనసాగిస్తాను " అని తీ ర్మానించు కొన్నాడు. ఇలా అనుకోవడ ము పరమ భక్తుడైన హనుమంతునికి తప్ప సామాన్యులెవరికీ సాధ్యం కాదు. అందుకే ఆయనను "జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం " అని లోకమంతా కొ నియాడుతోంది. ఇక మరియొక శుద్ధాంతరంగుడైన మహనీయుడు వేదవ్యాసుని కుమారు డైన శుక మహర్షి. ఈయన జీవితమం తా సంచారిగా తిరుగుతూ, ఏ ఒక్కచో టా ఆవు పాలు పితికినంత సేపు కూడా మించి ఉండేవాడు కాదట. అ యితే శుక మహర్షి పరీక్షిత్తు మహారా జు యొక్క అంత్య కాలములో మాత్ర ము ఆయన ఇంటిలో ఏడు రోజులుం డి భావతాది పురాణాలను ఆయనకు వినిపించాడు. శుక మహర్షి పుట్టుక విషయానికి వస్తే వ్యాసుడు సుదీర్ఘ తప స్సు చేసి, శివుని ప్రత్యక్షం కావించుకొని తనకు పంచ భూతాత్మకుడైన కొడుకు కావాలనే వరము అడిగాడు. ఈశ్వరు ని కృపతో వ్యాసుడు ఒకనాడు అరణి ని మథిస్తున్న సమయంలో ఘృతాచి అనే చిలుక రూపంలో ఉన్న అప్సరస ను చూచి, కామ వివశుడై స?లించాడు దాని నుండి అయోనిజునిగా చిలుక ముఖం కల్గిన శుకుడు జన్మించాడు. వెంటనే ఆకాశ గంగ ఆ బాలునికి స్నా నం చేయించింది. కృష్ణాజినం, చేతిదం డం ఆకాశం నుండి అతనికి లభించా యి. శుకుడు దేవ గురువైన బృహస్ప తి వద్ద, తండ్రియైన వ్యాసుని వద్ద సకల శాస్త్రాలు అభ్యసించాడు. తండ్రి మాట మేరకు జనక మహారాజు వద్ద మోక్ష మార్గాన్ని అభ్యసించడానికి వె ళ్ళాడు. జనక మహారాజు సపరివారం గా శుకునికి ఎదురేగి, స్వాగతం పలికి, మణిరత్న ఖచిత సింహాసనంపై ఆయ నను కూర్చొండబెట్టి బంగారు పూలతో పూజించాడు. అపురూప సౌందర్యవ తులతో నృత్యగాన వినోదాలను ఏర్పా టు చేశాడు. అయినా అవేవీ శుకుని ఆ కర్షించలేక పోవడం గమనించి, ఆయన వచ్చిన కారణమడిగి, సంతోష ంగా ఆ యనకు మోక్ష మార్గం బోధించాడు. శుకుడు తిరిగి తన తండ్రి ఆశ్రమానికి చేరుకొన్నాడు. ఒకనాడు వ్యాసాశ్రమానికి వచ్చిన నారద మహర్షి వద్ద యోగ మా ర్గం తెలుసుకొని, విరాగియై, భూలోక మంతా అవధూతగా సంచరిస్తూ జీవి తం గడిపాడు. తనను వరించి వచ్చిన రంభతో తాను తుచ్ఛ సుఖములను ఆ శింపనని చెప్పి ఆమెను నిరాకరించా డు. గోచికూడా ధరించకుండా వెడుతు న్న శుకుని చూచి, దారి ప్రక్కన సరస్సు లో స్నానాలు చేస్తున్న యువతులు త మ దేహాలపై వస్త్రాలు లేకపోయినా, ఆ మహనీయుని బ్రహ్మచర్య దీక్షాదక్ష తలు తెలిసిన వారు కనుక ఏ మాత్రం కంగారు పడకుండా ప్రశాంత చిత్తులై జ ల క్రీడలు కొనసాగించారు. శుకుని వె నుకనే ' కుమారా ' అంటూ వస్తున్న అతని తండ్రి వ్యాసుని చూచి సిగ్గుపడి ఆ యువతులు వెంటనే గట్టుపైన ఉన్న తమ వస్త్రాలను ధరించారు. కారణమ డిగిన వ్యాసునికి వారు " నీ కొడుకు ఇ ది స్త్రీ, వీడు పురుషుండని భేద దృష్టి లేక యుండు. అతడు నిర్వికల్పుండు. కాన నీకు, అతనికి మహాంతరంబు కల దు. అతని మనసు అప్పుడే పుట్టిన ప సి పిల్లవానిలా నిర్మలమైనది" అని కూ డా చెప్పారట. " సముద్రై ఎవ్వడు ము క్త కర్మచయుడై సన్న్యాసియై యొంటి బో/ వ మహా భీతినోహెూ కుమారయ నుచున్ వ్యాసుండు చీరంగ వృ / క్ష ములున్ తన్మయతన్ ప్రతిధ్వనులు చ క్కన్ చేసె మున్నట్టి భూ/ తమయున్ మ్రొక్కెద బాదరాయణి తపోధన్యాగ్రణిన్ ధీమణిన్ ". ( శ్రీ మహా భాగవతం – ప్రథమ స్కంధం – 53 వ పద్యం). సర్వ భూతమయుడుగా, నిర్విల్పు డుగా, సర్వాన్నీ త్యజించి, ఒంటరిగా ముందుకు వెళ్తున్న కుమారునిపై మమకారాన్ని వదలలేక వ్యాసుడు " ఓ కు మారా ! అని పిలుస్తూ అనుసరిస్తుంటే, వృక్షాత్మకమైన ప్రకృతి ఆయనకు 'ఓ' అంటూ బదులిచ్చింది తప్ప శుకుని నుండి మాత్రం సమాధానం రాలేదట. అంటే బంధ విముక్తుడై, ప్రకృతిమయు డై, అంతటి తండ్రికే అంతుపట్టని ఆ ధ్యాత్మిక ఔన్నత్యాన్ని పొందిన ఘను డు శుకుడు. శుక మహర్షిని పోలిన త త్త్వజ్ఞుడు, యోగీశ్వరుడు మూడు లోకములలో ఉండరనేది సత్యము. శుద్ధాం తరంగులు శుక, హనుమంతుల స్మర ణం అందరికీ మనో నిగ్రహాన్ని కలిగించాలి.

– గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి

# ఉద్యోగాల పేరుతో రు.1.10 కోట్లకు టోకరా

## న్యాయం కోసం బాధిత మహిళల ఆవేదన..పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 19, (ఆంధ్రపత్రిక) :** ఎన్టీఆర్ జిల్లా కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసి 11మంది నుండి ఒక కోటి పది లక్షల రూపాయలు వసూలు చేసిన ముగ్గురు మోసగాళ్ల నుండి తిరిగి తమ డబ్బులను ఇప్పించాలని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం 40వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పి.వి .చిన్న సుబ్బయ్య కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులు జె .విజయ కుమారి, జె. రామ లక్ష్మి, ఎల్. నిర్మలాదేవి, జె. వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ తమను ఏ విధంగా ఉద్యోగాల పేరుతో మోసం చేశారో వివరించారు. విజయవాడ విద్యాధరపురంనకు చెందిన న్యాయవాది టి. వెంకటరమణ, అతని సహాయకుడు కిషోర్, వైయస్సార్ కాలనీకి చెందిన వైసీపీ నాయకుడు అహ్మద్ అనే వ్యక్తి కలసి తమ వద్ద నుంచి దఫదఫాలుగా ఒక కోటి పది లక్షల రూపాయలను వసూలు చేశారని బాధితులు చెప్పారు. మీకు కోర్టులో ఉద్యోగాలు వస్తున్నాయని చెబు తూ నకిలీ పత్రాలను చూపిం చేవారని చెప్పారు. గత మూడు సంవత్సరాల క్రితం తాము మోసగాళ్ల మాటలు నమ్మి వారికి డబ్బులు చెల్లించినట్లు చెప్పారు. తాము మోసపోయామన్న విషయాన్ని గ్రహించి తమ డబ్బుల కోసం తాము గట్టిగా ప్రశ్నిస్తే మీ అంతు చూస్తామని హెచ్చరికలు చేశారని అన్నారు. అలాగే మరికొంతమంది నుంచి మీకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తాము, తక్కువ రేటుకి భూములు ఇప్పిస్తాము, చేపల చెరువులు ఇప్పిస్తాము అని మాయమాటలు చెప్పి లక్షల రూపాయలు వసూలు చేశారని వాపోయారు. ఇప్పుడు ప్రభుత్వం మారిపోయింది తామేమి చేయలేము అని చెబుతూ డబ్బులు తిరిగి ఇచ్చేది లేదంటున్నారని వాపోయారు. తమ డబ్బులు విషయమై పలుమార్లు అడిగినా తమను బెదిరిస్తూ మాట్లాడటంతో తాము భయపడి స్థానిక తెలుగుదేశం నాయకుల సహకారంతో భవానిపురం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తమకు న్యాయం చేయాలని వారు కోరారు. తెలుగుదేశం 40 డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, 38 వ డివిజన్ అధ్యక్షురాలు పితాని పద్మ, టిడిపి నాయకులు సురభి బాలు మాట్లాడుతూ బాధితులు తమ వద్దకు రావడంతో తాము జరిగిన విషయాన్ని ఆరా తీశామని చెప్పారు. ఈ విషయాన్ని తమ నాయకుల దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని చెప్పారు. బాధితులు ప్రస్తుతం భవానిపురంలో నివసిస్తున్నందున ఈ విషయాన్ని భవానిపురం పోలీస్ స్టేషన్‌లో తెలియజేయడం జరిగిందన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం




**కైకలూరు అక్టోబర్ 19( ఆంధ్ర పత్రిక ):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ మాజీ మంత్రివర్యులు మరియు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ శనివారం ఉదయం విజయవాడ స్వర్ణ భారతి ట్రస్ట్ నందు ఆస్టర్ రమేష్ హాస్పటల్ మరియు అకిరా కంటి ఆస్పత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి వర్యులు శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు, మరియు బిజెపి కేంద్ర జనరల్ సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి కో కన్వీనర్ సిద్ధార్థ నాథ్ సింగ్ తో కలిసి కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలందరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఎంతో ఉన్నతమైన మనసుతో ఇలాంటి హాస్పిటల్ యాజమాన్యం వారు పేద ప్రజలకు సేవ చేయటమే లక్ష్యంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, మరియు కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు, డా కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# ప్రభావతి మోసాలపై విచారణ జరిగితే వాస్తవాలు వెలుగు చూస్తాయి

### వైసిపి నేత కవులూరి యోగేశ్వరరావు



**నూజివీడు అక్టోబర్ 19(ఆంధ్రపత్రిక ):** మహా న్యూస్ లో యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రభావతి శనివారం లైవ్ డిబేట్లో తనపై చేసిన ఆరోపణలను నూజివీడు మండల వైసీపీ నేత కవులూరి యోగీశ్వరరావు ఖండించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో యోగేశ్వరరావు శనివారం సాయంత్రం విలేకర్ల సమావే శాన్ని నిర్వహించి ఈ వివరాలను వెల్లడించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రభావతి తనను ట్రాప్ చేయడంతో తాను సర్వస్వం కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేసిన యోగిశ్వరరావు మహా న్యూస్ లో తనపై ఆరోపణ చేసిన ప్రభావతిని లైవ్ డిబేట్లో ఎదురెదురుగా మాట్లాడించాలని కోరిన యోగీశ్వరరావు నన్ను ట్రాప్ చేసి నా బంగారాన్ని , నా డబ్బును కాజేసిన మరో తారా చౌదరి బ్యాంక్ మేనేజర్ ప్రభావతి.తనలానే చాలామంది బాధితులు నూజివీడు పరిసర ప్రాంతాలలో ప్రభావతి ట్రాప్ లో పడి ఇబ్బందులు పడి ఆస్తులు పోగొట్టుకున్నారన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలోనే తనపై కేసులు పెట్టించిన చరిత్ర ప్రభావతి కి ఉంది..నాతో అసభ్యకరంగా ప్రవర్తించి మహా న్యూస్ లైవ్ డిబేట్లో ఏ విధంగా అన్నయ్య అని సంబోధించిందో తెలియడంలేదని వాటికి సంబంధించిన వీడియోలు ఫోటోలు అందజేస్తున్నానని తెలిపిన యోగిశ్వరరావు..తాను చట్ట పరంగా ప్రభావతిపై వెళ్తున్నానని తనపై నేడు లైవ్ డిబేట్లో ఆరోపణ చేయడం వల్ల నేడు మీడియా ముందుకు వచ్చి మాట్లాడడం జరిగిందని తెలిపిన యోగిశ్వరరావుమోసం చేయడమే ప్రవృత్తిగా చేసుకొని ప్రభావతి ఎన్నో ఆగడాలు చేసిందని తనతో గోవాలు, హెూటళ్లకు వచ్చిన ఆధారాలు ఎన్నో ఉన్నాయని వాటిని మీకు అందజేస్తున్నానని తెలిపిన యోగిశ్వర రావు..మహిళా సంఘాలు కూడా ప్రభావతి వైపు కాకుండా తాను చేసిన ఆగడాల వల్ల ఇబ్బందులు పడుతున్న వారి వైపు ఉండాలన్నా రు., ప్రభావతి చేసిన మోసాలు పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని యోగేశ్వరరావు ఈ సందర్భంగా కోరారు.

# బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యశాల



**కైకలూరు అక్టోబర్ 19( ఆంధ్రపత్రిక):** బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మాజీ మంత్రివర్యులు కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ : ఏలూరు జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు సభ్యత్వ నమోదు కార్యశాల 2024 కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర బిజెపి జనరల్ సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో కన్వీనర్ శ్రీ సిద్ధార్థ నాథ్ సింగ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ( తపన ఫౌండేషన్ చౌదరి) మరియు బిజెపి సీనియర్ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ మరియు జిల్లాస్థాయి, మండల స్థాయి గ్రామ స్థాయి నాయకుల తోటలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జడ్పీ పాఠశాల విద్యార్థిని




**వేటపాలెం, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపూర్ లో అక్టోబర్ 21న నిర్వహించే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వేటపాలెం జడ్పీ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఫణి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం త్రోవగుంటలోని జెడ్పి పాఠశాలలో బాలికల అండర్ 17 వాలీబాల్ జిల్లా స్థాయి సెలక్షన్స్ నిర్వహించడం జరిగిందని, తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె పుష్ప అనే విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టుకు ఎంపికైందన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ ఏ కోటేశ్వరమ్మ, జె శ్రావణి లు అందించిన ప్రోత్సాహం, క్రీడలో కావలసిన మెళకువలను నేర్పి అత్యుత్తమ క్రీడాకా రిణిగా తర్ఫీదు ఇచ్చి, తీర్చిదిద్దడంతో కె పుష్ప మెరుగైన ప్రదర్శన కనబరిచి ఎంపికైనదన్నారు.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారన్నారు.

# కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే సుజనా ఆర్థికసాయం



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 19, (ఆంధ్రపత్రిక) :** స్థానిక 47వ డివిజన్ పరిధిలోని కేఎల్ రావు నగర్ లో ఇటీవల గుండె పోటుతో మరణించిన తాడేపల్లి నారాయణ కుటుంబానికి పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో ఆర్థిక సాయం అందించారు. నిరుపేద అయినటువంటి తాడేపల్లి నారాయణ వృత్తిరీత్యా డ్రైవర్ గా పనిచేస్తూ,చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించాడని, వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని 47వ డివిజన్ జనసేన అధ్యక్షులు వేంపల్లి గౌరీశంకర్ ఎమ్మెల్యే సుజన చౌదరి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సాయం అందజేయాలని ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది శనివారం వారి కుటుంబానికి రూ. పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని భార్య దుర్గ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సుజనాకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాత రాజరాజేశ్వరిపేట వాసులకు శాశ్వత ఇళ్లపట్టాలు ఇవ్వాలి

## స్థానిక ప్రజల ధర్నాలో మాజీమంత్రి వెలంపల్లి డిమాండ్




**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 19, (ఆంధ్రపత్రిక) :** పాత రాజరాజేశ్వరి పేటలోని నివాసితులకు శాశ్వత ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. శనివారం ఇళ్లపట్టాలను కోరుతూ స్థానిక ప్రజలు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించగా బాధితులతో కలిసి ఈ కార్యక్రమంలో వెలంపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతు దశాబ్దాలుగా ఇక్కడ ప్రజలు నివాసం ఉంటున్నారని, గతంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఇక్కడున్న ప్రజలను ఇబ్బంది పెట్టిందని అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యామ్నాయ రైల్వే స్థలం చూపించడం జరిగిందని, అప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇస్తామంటే కేంద్ర ప్రభుత్వం సహకరించలేదని విమర్శించారు. ఈరోజు ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ప్రజలను రోడ్డు మీదకు తెచ్చారన్నారు.పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలే గానీ 15 రోజుల్లో ఇల్లు ఖాళీ చేయకపోతే చర్యలు ఉంటాయని భయపెట్టడం సరికాదని వెలంపల్లి అన్నారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే సుజనా చౌదరి ఇక్కడ ఉన్న పేద ప్రజలకు సహకరించాలన్నారు.

ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం న్యాయం చేయని పక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన ధర్నాలో పాల్గొంటుందని చెప్పారు. ప్రజలకు న్యాయం జరిగే వరకూ వారికి తోడుగా ఉంటామని వెలంపల్లి స్పష్టంచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ యలకల చలపతిరావు , 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు, నాయకులు బత్తుల పాండు , వాసా బాబు , పైడా శ్రీను , గొలగాని శ్రీనివాసరావు, అండలూరి లతా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో 70 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



**స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్ -శిక్షణ పొందిన "65"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ-కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు**

**మంగళగిరి, అక్టోబర్ 19(ఆంధ్రపత్రిక ):**మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది మహిళలకు శనివారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 65వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందజేశారు. మంత్రి నారా లోకేష్ లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నారా లోకేష్‌కు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత కుట్టు మిషన్లు వల్ల ఎంతో మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంగళగిరి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గ ప్రజలకు మంచి రోజులు వచ్చాయన్నారు. అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. మళ్లీ అమరావతికి పూర్వ వైభవం వస్తుందన్నారు. జగన్ గత ఐదేళ్లలో అమరావతికి ఎన్నో అడ్డంకులు సృష్టించారని అన్నారు. రాజధాని ప్రాంత మహిళా రైతులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, నియోజ కవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నే కుసుమ, మాజీ కౌన్సిలర్ కాటాబత్తుని నిర్మల, ట్రైనర్ అరుణ పాల్గొన్నారు.

# 108 సిబ్బందికి సిలింగ్ ఫ్యాన్‌అందజేత



**సంతమాగులూరు, అక్టోబర్ 19(ఆంధ్రపత్రిక):**మండల పరిధి లోని 108 సిబ్బందికి సీలింగ్ ఫ్యాన్ బహుకరణ గత మూడు నెలలుగా 108 సిబ్బందికి జీతాలు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంతమాగులూరు 108 సిబ్బందికి కేటాయించిన రూములో ఫ్యాన్ లేకపోవడంతో ఆర్థికంగా కొనలేని స్థితిలో ఉన్నారు. వారి ఇబ్బందులను సంతమాగులూరు మండల టిడిపి నాయకులైన సిహెచ్ వాసు రెడ్డితో వివరించగా.. వారు వెంటనే స్పందించి వారికి సీలింగ్ ఫ్యాన్ ను అందజేశారు. అడగగానే వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు వైద్య సేవ చేసే 108 సిబ్బందికి అండగా నిలవాలనే దృక్పథంతో ఫ్యాను బహూకరణ చేసినందుకు 108 సిబ్బంది నాయకులు వాసిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంత్రి పార్థసారథికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపిన రమణక్కపేట ప్రజలు



**నూజివీడు ,అక్టోబర్ 19(ఆంధ్రపత్రిక ):** మంత్రి కొలుసు పార్థ సారథి ప్రత్యేక చొరవతో కొన్నేళ్లుగా గ్రామ ప్రజల కోరిక మేరకు ముసునూరు మండలం రమణక్కపేట గ్రామంలోకి హైదరాబాద్ బస్ సర్వీస్ స్టాప్ పాయింట్ ఏర్పాటు చేయడంతో మంత్రి పార్థసారథికి అభినందనలు తెలిపి పూజ కార్యక్రమాలు చేసిన టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు రంగు ఆంజనేయులు, జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటి సభ్యులు పాశం నాగబాబు, ఎంపీపీ కొండ దుర్గ భవాని , గోళ్ళ ఆంజనేయులు, ఆర్టీసీ డిపో మేనేజర్ గారు,ఆర్య వైశ్య మండల అధ్యక్షులు గోళ్ళ రమేష్,ఆర్యవైశ్యులు,కుటమినాయకులు ,గ్రామ ప్రజలు స్వాగతం పలికారు

# భవిష్యత్తులో అనేక ఉద్యోగ అవకాశాలు



**నూజివీడు అక్టోబర్ 19(ఆంధ్రపత్రిక ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయం మరియు ఆరోగ్య సంరక్షణలో ఏ 1 ను ఉపయోగించుకొని భవిష్యత్తులో అనేక ఉద్యోగ అవకాశాలను సృష్టించే లక్ష్యంతో ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో విద్యార్థులకు సహాయపడటానికి ఆర్జీయూకేటీ యాజమాన్యం విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు మరియు వర్క్‌షాప్‌లు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆర్జీయూకేటీ, ఐఐటీ మద్రాస్ సహకారంతో, పి యూ సి -1 విద్యార్థుల కోసం "డేటా సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" పై దృష్టి సారించి 8-వారాల వర్క్ షాప్ ను "స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్"ను ప్రారంభించారు. ఆర్జీయూకేటీ లో ట్రైనింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ప్లేస్‌మెంట్స్, ఇంటర్‌షిప్‌లు మరియు ఇంక్యుబేషన్ డీన్ ఎమ్ ఆర్ . పి. శ్యామ్, మొత్తం నాలుగు క్యాంపస్‌ల నుండి దాదాపు 235 మంది విద్యార్థులు పేర్లను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. విజయవంతంగా వర్క్ షాప్ ను పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికేట్ అందుకుంటారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ మరియు నూజివీడు క్యాంపస్ నిర్దేశకులు అయినా ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర కుమార్, ఈ విలువైన వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నందుకు పి. శ్యామ్‌ను అభినందించారు.

# ఘనంగా అట్లతద్ది పండుగను నిర్వహించుకున్న మండల ప్రజలు





**పెదకూరపాడు, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**పెదకూరపాడు మండలంలో అట్లతద్ది వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వివాహమైన వారికి పుట్టింట్లో తెల్లవారు ఝామునే పవిత్ర స్నానాలు చేసి మేనమామ పోతురాజుగా, ఐదుగురు పుణ్యస్త్రీలు ముత్తైదువలుగా ఉండి , తలా ఒక ముద్ద ఇచ్చి, సూర్యోదయానికి ముందే తిని ,పగలు ఉపవాసం ఉన్నారు.వ్రతంలో ఉన్నవారు పగలు ఉయ్యాల ఊగారు.సాయంత్రం పురోహితునితో వ్రతం ఆచరించి చంద్రోదయం అయ్యాక ఉపవాసం ముగించారు.ముద్దపప్పు మూడట్లు ,అట్లతద్ది ఆరట్లు , ఇచ్చుకుంటినమ్మ వాయనం,పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ ముత్తైదువులకు అట్లు,అరిసెలు వాయన దానం చేసారు.అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి వ్రతం ముగించారు.అనాదిగా వస్తున్న అట్లతద్ది వ్రతం ఆచరించడం వల్ల పెళ్ళికాని కన్యలకు మంచి భర్త లభిస్తాడని,,వివాహితులకు మంచి సంతానము,,సిరి సంపదలు లభిస్తాయని పెద్దలు చెప్తారు.గ్రామాల్లో రావిచెట్లకు,,తాడిచెట్లుకు పెద్దఎత్తున ఉయ్యాలలు వేస్తారు.మహిళలు,, కన్యలు ఉయ్యాల ఊగుతారు.75త్యాల్లూరులో గ్రామీణ ప్రాంత సాంప్రదాయాలను గౌరవించి కొనసాగించడం హర్షనీయమని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

### పుట్టపర్తి నియోజకవర్గంలో హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా

# చెరువులను వేగంగా నింపండి

### - పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**సత్యసాయి జిల్లాలో అత్యంత వెనుకబడిన పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని చెరువులను హంద్రీ నీవా ద్వారా నింపాలని జిల్లా అధికారులను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. శనివారం అనంతపురం ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు...నియోజకవర్గంలో ఉన్న చెరువులకు హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలతో చెరువులను నింపాలని ముఖ్యంగా కొత్తచెరువు, బుక్కపట్నం మండలంలోని అన్ని చెరువులకు ముందుగా నీరు ఇవ్వాలని జిల్లా ఇరిగేషన్ అధికారులను కోరారు. హంద్రీనీవా కాలువ చాలా చోట్ల తెగిపోయాయని,దీని వల్ల మిగతా ప్రాంతాలకు నీటి పంపిణీ ఆలస్యం అవుతోందని చెప్పారు. వీటికి వెంటనే మరమ్మత్తులు చేపట్టి చెరువులకు నీళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు కాలువ మరమ్మత్తులను అత్యవసర పనుల కింద చేపట్టి కృష్ణా జలాలను అన్ని చెరువులకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం సూచించినట్లు ఇరిగేషన్ అధికారులు సమాధానం ఇచ్చారు. కొత్తచెరువు మండలంలోని బైరాపురం పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర కోరారు. ఓడిచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుందని నూతన ఆసుపత్రి మంజూరుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత బడటంతో వర్షాలకు మొత్తం కారుతోందని అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. అలాగే పుట్టపర్తి నియోజకవర్గంలో చాలా చోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా పరిషత్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే విద్యుత్,త్రాగనీరు, పారిశుధ్యానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. శ్రీ సత్యసాయి, అనంతపురం ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించడానికి తగినంత మంది వైద్య అధికారులను సిబ్బందిని నియమించి ప్రజలకు సరిపడే వైద్య మందులు పరికరాలను మంజూరు చేసి న్యాయం చేయాలని మంత్రి సత్యకుమార్ ను ఎమ్మెల్యే సింధూర రెడ్డి కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశానికి మంత్రి సత్యకుమార్ తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హాజరయ్యారు.




## బిజెపిలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**హిందూపురం, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**హిందూపురం ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మానేంపల్లి ఆదిమూర్తి మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో బిజెపిలో చేరారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక పార్టీ పదవుల పొంది కాంగ్రెస్ పార్టీ పెద్దలు రఘువీరారెడ్డి నుండి జైపాల్ రెడ్డి, మాజీ ముఖ్య మంత్రులు రోశయ్య, నేదురుపల్లి జనార్దన్ రెడ్డి, చెన్నారెడ్డి, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రెడ్డిలతో ఆదిమూర్తికి మంచి స్నేహానుబంధం ఉండేది. కాంగ్రెస్ పార్టీ బలోపేతం తో పాటు ప్రజాభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తూ మంచి రాజకీయ సౌమ్యుడిగా గుర్తింపు పొందాడు. అయితే రాష్ట్రం విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి చెందడంతో ఆయన కూడా రాజకీయాలకు కాస్త దూరంగా ఉన్నారు. అయితే కేంద్రంలో మూడుసార్లు ప్రధానమంత్రి పదవి అధిరోహించిన నరేంద్ర మోడీ సిద్ధాంతాలు, బిజెపి యొక్క గుణగణాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరారు. శనివారం బిజెపి పెద్దల సమక్షంలో బిజెపికి చెందిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మానేంపల్లి ఆదిమూర్తికి బిజెపి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. బిజెపి సిద్ధాంతాలకు అనుగుణంగా బిజెపి నాయకుల ఆశయ సాధన కోసం పార్టీ బలోపేతంతో పాటు ప్రజాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆదిమూర్తి తెలిపారు.

# డోన్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడండి

### - ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే కోట్ల విన్నపం

**డోన్, అక్టోబరు 19: (ఆంధ్రపత్రిక):** డోన్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అన్ని రకాలుగా సహకారం అందించాలని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఆయన శనివారం అమరావతిలోని సచివాలయంలో డోన్ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను అందజేశారు. ప్రధానంగా డోన్ నియోజకవర్గం నుంచి నంద్యాల, పత్తికొండ, కోడుమూరు పట్టణాల వైపు రహదారులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తూ అన్ని ప్రధాన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇటీవల గ్రామ పంచాయితీలకు నిధులను కేటాయించి వాటి అభివృద్ధికి తోడ్పడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లోని గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా తాగునీటి సమస్య ఉందని ఆయన సీఎం దృష్టికి తీసుకుపోయారు. ఇందుకు గాజులదిన్నె, గోరుకల్లు జలాశయాలతో హంద్రీ-నీవా కాలువ నుంచి నీటిని తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గాజులదిన్నె నుంచి 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తాగునీటి పైపు లైను నేటి ప్రజావసరాలకు సరిపోవడం లేదని ఆయన చంద్రబాబు దృష్టికి తీసుకుపోయారు. ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గోరుకల్లు జలాశయం నుంచి బేతంచెర్లకు తాగునీటి పంపిణీ చేసే పథకంలోని లోపాలను సరిదిద్ది ప్రజావసరాలకు తగిన విధంగా ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు. ఇక ప్యాపిలి మండలానికి గాజులదిన్నె, హంద్రీ-నీవా కాలువ ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కోరారు. ఇక రైతులు పంట సాగు కోసం హంద్రీ-నీవా నుంచి నియోజకవర్గంలోని పలు చెరువులకు నీటిని తరలించేందుకు ఉన్న ప్రతిపాదనలను వేగంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీని కారణంగా రైతులు నష్టాలకు గురికాకుండా ఉంటారని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయాలని కోట్ల సూచించారు. ఐటీ రంగంలో విశేష అభివృద్ధి సాధించిన హైదరాబాదు, బెంగుళూరు నగరాలకు మధ్యలో డోన్ పట్టణం ఉందని గుర్తు చేశారు.

డోన్ పట్టణం కర్నూలు విమానాశ్రయానికి అతి సమీపంలో ఉండటంతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సాగుకు పనికి రాని ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు.

ఈ భూమిలో పారిశ్రామిక, ఐటీ సంస్థలను ఏర్పాటు చేస్తే వెనుకబడిన కర్నూలు, అనంతపురం జిల్లాల యువతకు ఉపాధిని కల్పించవచ్చుని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి తెలిపారు. ఇందుకు స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మాట్లాడుతూ అత్యంత ప్రధానమైన తాగు, సాగు నీటి పథకాల విషయంలో తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

డోన్ పట్టణంలో పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న వనరులను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేస్తానని వెల్లడించారు. గ్రామీణాభి వృద్ధికి కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా నిధులను కేటాయిస్తోందని వాటితో రహదారుల నిర్మాణ పనులు చేపడతామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కోట్ల తెలిపారు.

# ఉచిత కంటి వైద్యశిబిరం



**ఎమ్మిగనూరు. అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**పట్టణంలోని షారాఫ్ బజార్ వీరశైవ లింగాయత్ కళ్యాణ మండపం నందు రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు నటరాజన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్కే కంటి వైద్యశాల వైద్యులు డాక్టర్ హేమంత్ కుమార్ నేతృత్వంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి

### బద్వేల్ టిడిపి ఇన్చార్జి విజయమ్మ..
### టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి..



**బద్వేలు,అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**బద్వేలు గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ కంపినీకి సమీపానగల అటవీ ప్రాంతంలో ఇంటర్ విద్యార్థినిపై,హత్యాయత్నం ఘటనపై బద్వేలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి విజయమ్మ మరియు నాయకుడు బద్వేలు టిడిపి సమన్వయ కర్త రితేష్ రెడ్డి తీవ్రంగా దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం ఈ ఘటనపై జిల్లా ఎస్.పి మాట్లాడిన విజయమ్మ వీలైనంత త్వరగా నిందితున్ని పట్టుకొని చట్టపరంగా శిక్షలు పడేలా చూసి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని జిల్లాలో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరినట్లు పేర్కొన్నారు.

## అమరవీరుల వారోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ వి.రత్న.



**పుట్టపర్తి,అక్టోబర్,19.(ఆంధ్రపత్రిక):** శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహించనున్న పోలీస్ అమరవీరుల వారోత్సవాల ఏర్పాట్లను శనివారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఏర్పాట్లను జిల్లా ఎస్పీ,పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్,ఏఆర్ డి.ఎస్.పి జెడ్.విజయ్ కుమార్ లతో కలసి ఏర్పాట్లను సమీక్షించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని సిద్ధం చేసుకోవాలని ఎస్పీ వి.రత్న ఐపీఎస్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సీఐ బాలసుబ్రమణ్యం రెడ్డి,ఏఆర్ ఆర్ఐలు చంద్రశేఖర్ వలి,ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు,ప్రదీప్ సింగ్,వీరన్న,ఏఎస్ఐ శ్రీరాములు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యునికి ఆర్థిక సహాయం



**ఎమ్మిగనూరు. అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**గూడూరు పర్ల గ్రామంలో గ్రామీణ వైద్యుడిగా ప్రజలకు సేవలు అందిస్తున్న కురవ దస్తగిరి మాయదారి రోగం పక్షవాతానికి గురై మంచానికి పరిమితమైనందుకు విశ్వ బ్రాహ్మ హెల్త్ కేర్ సొసైటీ సామాజిక వైద్యుల సంఘం వైద్యుని కుటుంబానికి ఆసరాగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సామాజిక వైద్యుల సంఘం అధ్యక్షులు జాలవాడి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుడిగా విధులు నిర్వహించిన కురవ దస్తగిరికి సామాజిక వైద్యుల సంఘం సుమారుగా రూ 90 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించామన్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకొని మన మధ్యలో వుండాలన్నా. కోలుకునే వరకు అండగా ఉంటామన్నారు. గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్ద తుంబలం రామరాజు కుటుంబానికి రూ. లక్ష ముపై వేలు, అలాగే క్యాన్సర్ తో బాధపడుతున్న మాలపల్లి నాగరాజు కుమారుడి వైద్యానికి దాదాపు రూ.లక్ష నగదు సాయం చేశామన్నారు. భవిష్యత్తులోను ఏ గ్రామీణ వైద్యుడు ఇబ్బందిలో ఉన్న విశ్వబ్రాహ్మ హెల్త్ కేర్ సొసైటీ, సామాజిక వైద్యుల సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం వెంకటేష్, ఉల్చాల విజయ్, వి.ఈరన్న, బోడబండ నరసింహులు, రచ్చుమర్రి రామకృష్ణ రెడ్డి, సుంకేసుల దేవా, వెంకట్, కమ్మరి ఈరన్న పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 19(ఆంధ్రపత్రిక):** వీరశైవ లింగాయత్‌కు చెందిన 10వ తరగతి. ఇంటర్మీడియట్ (ద్వితీయ)90 శాతంపైగా మార్కులు సాధించిన వారికి ప్రతిభా పురస్కారాలు అందచేయడం జరుగుతోందని వీరశైవ లింగా యత్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వజ్రగిరి రాచోటప్ప. మామిడి మల్లికార్జునలు పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదవ తరగతి. ద్వితీయ ఇంటర్మీడియట్ అధిక మార్కులు సాధించి ప్రతిభా పురస్కారాలు అందుకునేందుకు విద్యార్థినీ. విద్యార్థులు అక్టోబర్ 31వ తేదీ లోపు వివిధ ధృవీకరణ జిరాక్స్ పత్రాలను శారద ఎలక్ట్రానిక్స్‌లో సమర్పించాలన్నారు. ఎమ్మిగనూరు. నందవరం. గోనెగండ్ల. మంత్రాలయం. కోస్గి. పెద్దకడుబూరు మండలాల పరిధిలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి. ద్వితీయ ఇంటర్మీడియట్ సంబంధించిన మార్కులిస్ట్. ఆధార్ కార్డు. టీసి. కుల ధృవీకరణ జిరాక్స్ పత్రాలు సమర్పించాలని వీరశైవ లింగా యత్ సంఘం సభ్యులు తెలిపారు. పూర్తి వివరాలు కోసం 9440293342. 9848892777. 9885490992 ఈ ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. కావున ఎమ్మిగనూరు పట్టణం, ఎమ్మిగనూరు మండలం, నందవరం మండలం, గోనెగండ్ల మండలం, మంత్రా లయం మండలం, కోసిగి పెద్దకడువుర్ మండలంలకు చెందిన వీర శైవ లింగయత్ విద్యార్థిని విద్యార్థులు అక్టోబర్ 31వ తేది (గురువారం) లోపు ఆధార్ కార్డు, పదవ తరగతి మార్క్ లిస్ట్, ఇంటర్ రెండవ సంవత్సరం మార్క్ లిస్ట్, టిసి కుల ధ్రువీకరణ పత్రము జత పరచి శ్రీ శారద ఎలక్ట్రానిక్స్, ట్యాంక్ బండ్ రోడ్డు, ఎమ్మిగనూరు నందు ఇవ్వవలెను.

## వయోజన విద్య 'ఉల్లాస్ 'శిక్షణ కార్యక్రమం



**దేవనకొండ, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**దేవనకొండ మండల కేంద్రంలో మహిళా సమైఖ్య కార్యాలయం నందు వయోజన విద్యకు సంబంధించి ఉల్లాస్ కార్యక్రమం గురించి జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు వయోజన విద్య డైరెక్టర్ నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ నందు మండల సమాఖ్యలో ఎంపీడీవో గౌరీదేవి ఆధ్వర్యంలో గ్రామ సంఘం వివోఏలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ రమణయ్య వెలుగు సిబ్బంది నరసన్న హెచ్‌డి సీసీ, ప్రభాకర్ ఎఫ్‌పిఓ సీసీ, జనరల్ సీసీలు యంగన్న,స్వామన్న, అన్ని గ్రామ సంఘాల విఓఎలు పాల్గొనడం జరిగింది.

### నూతనంగా నిర్మిస్తున్న అన్నదానం భవనాలను

## పరిశీలించిన ఆలయ ఈవో గురు ప్రసాద్



**ఐరాల, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**నూతనంగా నిర్మిస్తున్న అన్నదా నం భవనాలను పరిశీలించిన ఆలయ ఈవో గురు ప్రసాద్. కాణిపా కం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నూతనంగా నిర్మిస్తు న్న అన్నదానం భవన పనులు పరిశీలించిన దేవస్థానం ఈ.వో గురు ప్రసాద్, సామూహిక కళ్యాణమండపం భవనాన్ని మరమ్మత్తులు చేసి నూతనంగా నిర్మిస్తున్న అన్నదానం భవనాన్ని శనివారం క్షేత్రస్థాయిలో నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఏ.ఈ శివాంజనేయులు తదితరులు ఉన్నారు.

### కప్పట్రాళ్లలో యురేనియం తవ్వకాలను

# ప్రజలతో కలిసి అడ్డుకుంటాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్..
### ఫ్యాక్షన్ నుండి విముక్తి పొందిన యురేనియం నుండి ఈ గ్రామానికి విముక్తి లభిస్తుందా?



**దేవనకొండ,అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**దేవనకొండ మండలంలో కప్పట్రాళ్ల మరియు పరిసర ప్రాంతాల్లోని అటవీ మరియు బంజరు భూములలో ప్రభుత్వం తలపెట్టిన యూరియన్ తవ్వకాలను ప్రజల తరపున ప్రజలతో కలిసి అన్నీ ప్రజా సంఘాల భాగస్వామ్యంతో అడ్డుకుంటామని ప్రజల జీవితాలతో చెలగాటమాడే చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పేర్కొన్నారు. యురేనియం తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చారని వార్తల కథనాలలో నేపథ్యంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ,నారాయణ,జిల్లా నాయకులు వీరశేఖర్ తో కూడిన పార్టీ బృందం శనివారం కప్పట్రాళ్లకు చేరుకొని ప్రజల తో కలిసి గ్రామ రెవెన్యూ పరిధిలోని పొలాలను పరిశీలించి కప్పట్రాళ్లలో గ్రామస్తుల తో చర్చించడం జరిగింది. ఈ గ్రామం ఫ్యాక్షన్ తో కూరక పోయి నష్టం వాటిల్లుతుండే పరిస్థిల్లో ఒక ఐపీస్ అధికారి ఈ గ్రామాన్ని దత్తత కు తీసుకొని ప్రజల్లో చైతన్య వంతు లను చేసి పిల్లలను విద్యపై అడుగు వేయించి ప్రజలను వ్యవసాయం పై దృష్టి మల్లించి ఇప్పుడు ఇప్పుడే ప్రజలు తీరుకునే సమయంలో ఈ గ్రామాన్ని యురేనియం తవ్వకమనే పెనుభూతం వెంటాడుతుంది. ప్రభుత్వాలు ప్రజల బాగోగులు చూడాలి కాని కార్పొరేట్ సంస్థ లాభాల కోసం గ్రామాల ను ఊడిగం చేయరాదనీ యురేనీయం తవ్వకాల వలన కప్పట్రాళ్ల మరియు పరిసర ప్రాంతాలలోని అనేక గ్రామాల ప్రజల ప్రాణాలకు ఆస్తులకు రక్షణ ఉండదని యురేనియం ఆక్సిజన్లో కలిస్తే మనం పీల్చే గాలి కలుషితమై చుట్టూ సుమారుగా కొన్ని కిలోమీటర్లు మేర వ్యాపించి కలుషితమై ఊపిరితిత్తుల్లోకి చేరి ఆరోగ్యం క్షిణించి వేలాది ప్రజలు ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని అంతేకాకుండా వాతావరణం, నీరు కలుషితమై పెద్ద ఎత్తున వృక్ష సంపద,పశు సంపద, ఆఖరికి మొక్క కూడా మొలవని భయంకరమైన పరిస్థితి నెలకుంటుందని. మానవ జీవన ప్రమాణంపై భారీగా నష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రమాదకరంగా ఉన్న యూరే యన్ తవ్వకాల ఆలోచనలు ప్రభుత్వాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కప్పట్రాళ్లలో యురేనియం నిక్షేపాలు నిర్ధారణ కోసం తవ్వకాలకు అనుమతి లభించిందన్న సమాచారంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు గురౌతున్నారని. పచ్చని పల్లెలను యురేనియం నిక్షేపాలతో కాల్చి భూడిద అయ్యే పరిస్థితి దా పరిస్తుందని. యూరినియం నిక్షేపాల నిర్ధారణ కోసం 68 బోర్ల తవ్వకాలకు కేంద్రం అనుమతి ఇచ్చినట్టు సమాచారం ఉందని. కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ లో 6.8 హెక్టార్లలో తవ్వకాలకు అనుమతి ఇచ్చారన్న వార్తలు భయాందోళన కు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. యురేనియం తవ్వకాల ప్రతిపాదనలపై గతంలోనే కప్పట్రాళ్ల వాసుల వ్యతిరేకత వ్యక్తం చేశారని అయితే ప్రజలను మభ్యపెట్టి అధికారులు తాము చేస్తున్న సర్వే మైనింగ్ కొరకు మరియు అటవీ అభివృద్ధి కొరకు అని మభ్య పెట్టారని ఇక్కడ స్థానిక యువకులకు ఉద్యోగాలు వస్తాయని ప్రజలను మాయ మాటలు చెప్పారని వారు పేర్కొన్నారు తాజాగా మళ్లీ ఆ ప్రతిపాదనలు తెరపైకి రావడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అణు విద్యుత్ ఉత్పత్తిలో, అణ్వాయుధాల తయారీలో ఉపయోగించే యురేనియ కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ ప్రాంతంలో యురేనియం నిక్షేపాలు సర్వే కోసం బోర్ల తవ్వకాలకు ప్రయత్నిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. యురేనియం నిల్వలు అంచనా వేసేందుకు జరిపే తవ్వకాల వల్ల కప్పట్రాళ్ల అటవీ ప్రాంతం మొత్తం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యురేనియం పెనుభూతం నుండి ఈ గ్రామాన్ని కాపాడటానికి దేవుడు ఏ రూపంలో వస్తారాని గ్రామస్థులు ఎదురు చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మరియు ప్రజాసంఘాల నాయకులు అశోక్ భాషా సూరి మార్కండేయులు కప్పట్రాళ్ల గ్రామస్తులు కౌలుట్లయ్యఎర్ర, చిన్న కాలుట్లయ్య రంగడు గిడ్డయ్య తో పాటుగా చాలామంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**పాలసముద్రం,అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**పాలసముద్రం మండలం శ్రీ కావేరి రాజపురం గ్రామం కొండపై వెలసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని పెరటాసి మాసంలో 3,4,5 శనివారం లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు చుట్టుపక్కల ఉండే గ్రామంలోని భక్తులు కొండపైకి కాలినడక మార్గం ద్వారా వచ్చి స్వామివారిని దర్శనం చేసుకుని స్వామి వారికి నైవేద్యం పెట్టిన ప్రసాదాన్ని అందరికి అన్నదానం చేస్తారు.

### అవార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

## వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే సందేశం కార్యక్రమం




**ఐరాల, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**అవార్డ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే సందేశంతో పూతలపట్టు, ఐరాల, మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచం మొత్తంగా మానవ అక్రమ రవాణా జరుగుతుందని (హ్యూమన్ ట్రాన్స్ఫరిన్) అవగాహన ర్యాలీ నిర్వించనున్నట్లు అవార్డ్స్ సంస్థ డైరెక్టర్ రవి కుమార్ తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ నేటికీ మానవ అక్రమ రవాణా జరుగుతుందని దానిని ఆపడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలి. అయితే ఇలాంటి అవగాహన ర్యాలీ వలన మనమందరం అవగాహన పెంచుకొని అక్రమ రవాణా నిర్మూలించడానికి కృషి చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 19వ తేది వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే అవగాహన కార్యక్రమం గత పది సంవత్సరాలుగా ప్రపంచ దేశాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమం లో ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ రమణారావు, రీడ్స్ సంస్థ మాజీ కో ఆర్డినేటర్ రాజేంద్ర అవార్డ్స్ సంస్థ. కో ఫౌండర్ వినోద్ కుమార్ ,వైస్ చైర్మన్ లావణ్య , సెక్రెటరీ చిరంజీవి, పి.వెంకటేష్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వి.రమేష్ , యన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జివి సత్యనారాయణ, లెక్చరర్స్ శివకుమార్, గోవిందన్, మమత ,శ్యామల, విద్యార్థులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాల్గొన వారికి సర్టిఫికెట్ మరియు టీ షర్ట్స్ అందజేయడం జరిగింది.

### ఆత్మకూరు అభివృద్ధి... భవిష్యత్ తరాల

# ప్రయోజనమే లక్ష్యం

- పారిశ్రామికంగా ఆత్మకూరు అభివృద్ధికి అపార అవకాశాలు
- నాయకులు, కార్యకర్తల సూచనలతో అభివృద్ధి పనులు
- త్వరలోనే బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభం
- ఆత్మకూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు
- పార్టీ సభ్యత్వ నమోదులో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- అనుమసముద్రంపేట, మర్రిపాడు మండలాల నాయకులతో విస్తృత సమావేశం

**ఆత్మకూరు,అక్టోబరు 19(ఆంధ్రపత్రిక):** సోమశిల, హై లెవెల్ కెనాల్, సంగం బ్యారేజ్ సాగునీటి ప్రాజెక్టులు, మూడు జాతీయ రహదారులు, రైల్వే లైను ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలతో ఆత్మకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, అన్ని రంగాల్లో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో అనంతసాగరం, మర్రిపాడు మండలాల పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన మంత్రి, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్ల లో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరులో ఈ ఏడాది నుంచి బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ప్రారంభి స్తున్నామని చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలో ఆలయాల మరమ్మతులకు 5 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని, నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. రూ 50 వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ 10వేలు ఈ నెల నుంచి మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులను మొదలుపెట్టనున్నామని, నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని చెప్పారు. అలాగే మండలానికి ఒకటిన్నర కోటి రూపాయలు సీసీ రోడ్లకు ఉపాధి హామీ పనులు



మంజూరయ్యాయని చెప్పారు. రూ.5 కోట్లతో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. అలాగే రేషన్ షాప్ దుకాణాల్లో కూడా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తన అభ్యర్థన మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 50 గోకులాలను మంజూరు చేశారని చెప్పారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని చెప్పారు.

**చురుగ్గా సభ్యత్వ నమోదు:**

ప్రతి ఒక్క కార్యకర్త కూడా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి 100 రూపాయలు ఆన్లైన్‌లో చెల్లించాలని, సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమానికి పార్టీ భరోసాగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సభ్యత్వాన్ని పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.



**రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం : మంత్రి**

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారన్న మంత్రి, పారదర్శకంగా టెండర్ల ద్వారా లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా సరికొత్త మద్యం పాలసీని తీసుకొచ్చి పేదవాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన అన్ని బ్రాండ్ల మద్యాన్ని క్వార్టర్ బాటిల్ రూ.99 కే అందుబాటులో ఉంచుతున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి ఇండస్ట్రియల్ పాలసీని ప్రవేశపెట్టారన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ఉన్నవారు వ్యక్తిగత అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చు. ఏ అధికారి కూడా అడ్డుకోరు.... ఎవరైనా అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఆత్మకూరు అభివృద్ధితోపాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియపై పార్టీ పరిశీలకులు కార్తీక్ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

- అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ



**హిందూపురం, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం స్థానిక అదనపు జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా బాధితుల నుండి సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. ఈ విధంగా పలు కేసులకు సంబంధించి ఇరు వర్గాలతో చర్చించి కేసుల పరిష్కారం కోసం సూచనలు చేశారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను సంబంధిత అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా లోక్ అదాలత్ కు వచ్చే అధికారులు ఆ కేసుకు సంబంధించి సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. కాగా స్థానిక రైల్వే రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ అధికారులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, పరిహారం చెల్లించకుండా హైకోర్టులో కేసు పెండింగ్ ఉండగా తమ వాణిజ్య దుకాణాలను ఆక్రమణల పేరిట తొలగిస్తున్నారని లోక్ అదాలత్ లో పలువురు వ్యాపారులు ఫిర్యాదు చేశారు. అదే విధంగా హిందూపురం పట్టణంలో ఉన్న ప్రైవేటు నర్సింగ్ హోమ్, క్లినిక్ ల నిర్వాహకులు బయో వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తుండటం, పలువురు మున్సిపల్ చెత్త వాహనాలకు బయో వ్యర్థాలను అందజేస్తుండడంతో భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని న్యాయవాది నవేరా లోక్ అదాలత్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వన్నెరప్ప, న్యాయవాదులు సుదర్శన్, సిద్ధూ, నాగరాజు రెడ్డి, సంతోషి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో అరుగురు అరెస్టు



దాడి కేసులో 6 గురు అరెస్ట్ అయిన సంఘటన గూడూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సి.ఐ శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో పట్టణ సి.ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీన గూడూరు పట్టణ పరిధిలోని ఇందిరా నగర్‌లో ఆర్థిక లావా దేవిలా నేపథ్యంలో అత్తమామలపై అల్లుడు,అతని బంధువులు దాడి చేసిన సంఘటన చోటు చేసుకుందాన్నారు. బాధితుడు చెంచు కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా విసన్న పేటకు చెందిన నిందితులు సుబ్రమణ్యం, విజయ్, భాస్కర్, సురేష్,రాజేష్,నరసింహాలు గూడూరు రైల్వే స్టేషన్‌లోనీ పార్సెల్ కార్యాలయం వద్ద బెయిల్ కోసం లాయర్‌ను కలిసేందుకు ఉండగా, రాబడిన సమాచారం మేరకు ఎస్.ఐలు గోపాల్, సుబ్రమణ్యం రాజులు సిబ్బందితో కలిసి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.అనంతరం సిబ్బందిని అభినందించారు.

## బురద గుంతలను తలపిస్తోన్న సాయినగర్ రోడ్డు



**బంగారుపాళ్యం,అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి పంచాయతీకి చేరిన సాయినగర్ కు వెళ్లే రోడ్డు వర్షం పడితే అంతా బురద మయమై బురద గుంతలు లాగా తయారవుతుంది.ఈ రహదారి వెంబడి విజేత ప్రయివేటు పాఠశాల ఉంది ఈ దారి వెంట విద్యార్థులు వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతూ బురదలో పడి లేస్తూ ఉన్నారని కాలనీ వాసులు తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో సిసి రోడ్డు వచ్చిన ఇక్కడ వేయకుండా వేరే చోట వేశారని తెలిపారు.ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం అధికారులను ఆదేశించి సిసి రోడ్డు వేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులను పరిశీలించిన జెసి విద్యాధరి



**బంగారుపాళ్యం, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాల్యం మండలంలో ఆరు లైన్ల జాతీయ రహదారి బంధించిన స్థలం సేకరణలో 2022 లో స్థలానికి సంబంధించిన డబ్బులు యజమానులకు అందజేయడం జరిగింది. రింగ్ రోడ్డు వచ్చే స్థలంలో హోటల్ కలా గ్రాండ్ యాజమాన్యానికి 2022లో నాలుగున్నర కోట్లు అందడం జరిగింది.కళా గ్రాండ్ యాజమాన్యానికి ఇంకా 5 కోట్లు రావలసి ఉంది.అందువలన వారి హోటల్‌ని ఖాళీ చేయకపోవడంతో హైవే పనులకు ఆటంకం కలగడంతో శనివారం కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ విద్యాధరి స్వయంగా వచ్చి పరిశీలించి యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే స్థలాన్ని ఖాళీ చేయాలని ఆదేశించారు.యాజమాన్యం స్థలం ఖాళీ చేయాలంటే కనీసం ఒక నెల అయినా మాకు టైం కావాలని యాజమాన్యం కోరగా జాయింట్ కలెక్టర్ ఇప్పటికే ఆలస్యం అయినందున మీకు సమయం ఇవ్వడానికి కుదరదు అని వెంటనే ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఆఖరికి మూడు రోజులు టైం ఇవ్వడం జరిగింది.హైవే పనులు ప్రారంభించడానికి జెసి విద్యాధరి ఆదేశాలు తెలియజేశారు.

## అభివృద్ధి పనులకు సహకరిస్తాం: ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి



**మంత్రాలయం,అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**నియోజకవర్గ పరిధిలో జరిగే అభివృద్ధి పనులకు సహకరిస్తామని వైసిపి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి. తెలిపారు. శనివారం టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాంపురం , కాచాపురం గ్రామాల్లో ఆయన భూమి పూజ చేయగా బసాపురం గ్రామంలో వైసిపి మండల అధ్యక్షులు జి భీమారెడ్డి, ఖగ్గల్లు గ్రామంలో వైసిపి నాయకులు బాబురెడ్డి నాలుగు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు కింద రూ. 30 లక్షల మంజూరుతో సిసి రోడ్లు పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ శర్మ ఎంపిడిఓ శోభారాణి పంచాయతీ రాజ్ ఎఇ మల్లయ్య , ఎన్ ఆర్ ఇజియస్ ఎపిడి లోకేష్, ఎపిఓ తిమ్మారెడ్డి ఇసి సూర్య ప్రకాష్ ఆర్ డబ్లూఎస్ ఎఇ వెంకటరాముడు వైసిపి నాయకులు పెట్రోల్ బంక్ శీను కాంట్రాక్టర్ బంగారు బాబు ,గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు గ్రామ సర్పంచ్ సచివాలయ అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులతో వాక్ ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమం



**కల్లూరు, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**పులిచెర్ల మండలం మంగళంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కుంచే ప్రభావతమ్మ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ మరియు రిడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు వాక్ ఫర్ ఫ్రీడం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా అరికట్టడంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గాయత్రి, లక్ష్మీపతి, సర్పంచ్ మధు, ప్రధానోపాధ్యాయుడు ఫజులుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకంఠపురంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**హిందూపురం, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** మునిసిపల్ పరిధిలోని శ్రీకంఠపురంలో శనివారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి వాల్మీకులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అదేవిదంగా మహిళలు పెద్ద ఎత్తున జ్యోతులను పుర వీధుల గుండా మోసి వాల్మీకి దేవాలయంలో మొక్కులను సమర్పించుకున్నారు. ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహనీయులు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. మొదటి సారిగా సంస్కృతంలో శ్లోకాలను రచించినందున వాల్మీకి మహర్షిగా ఆది కవిగా, రామాయణానికి ఆది కావ్యంగా పేరు వచ్చిందని పేర్కొన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వాల్మీకి మహర్షి అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులు లింగప్ప, మంగేష్, అధ్యక్షులు సతీష్, వైస్ ప్రెసిడెంట్ రవితేజ, శివ శంకర్,ఆర్ఐ నరసింహ మూర్తి, తిమ్మ రాజు, విగ్రహ దాత కదిరిప్ప కుమార్తె గీతా లక్ష్మి, కౌన్సిలర్లు డిఈ రమేష్, మంజుల, ఆకుల సూరి, ఎన్.బి.కె.రాజు, కదిరిప్ప, దుర్గా నవీన్, ప్రెస్ వెంకటేష్, తిమ్మయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి పోరాటాలే ఏకైక మార్గం



**ఎమ్మిగనూరు. అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):**ఉద్యోగ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలే ఏకైక మార్గం అని యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. నాగమణి పేర్కొన్నారు. శనివారం నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వర్ణోత్సవ మండల మహాసభను మండల అధ్యక్షుడు ఆర్.వెంక్రటాముడు అధ్యక్షతన జరిగింది. అనంతరం యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు దేవసహాయం ఎగురవేశారు. ఈ సందర్భంగాయన్.నాగమణి, యస్.దావీదు, దేవపాల్, జె.ఎల్లప్ప మాట్లాడుతూ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఉద్యమాలు, పోరాటాలు లేకుండా ఏ ఒక్క సమస్య పరిష్కారం కావాన్నారు. పాలకులు విద్యారంగం పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాలకుల విధానాల ఫలితంగా విద్యారంగం అస్తవ్యస్తంగా తయారయ్యిందని విమర్శించారు. ఉద్యోగులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న పెన్షన్ హక్కును సైతం పాలకులు, కాలరాశారని ఆరోపించారు. 2004 సంవత్సరం తర్వాత ఉద్యోగ నియామకాలు పొందిన వారికి పాత పెన్షన్ స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని రెండు దశాబ్దాలుగా ఉద్యోగులు పోరాటాలు చేస్తున్నా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని మాట ఇచ్చిన గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట తప్పి సిపిఎస్ కంటే దుర్మార్గపూరితమైన జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారు. ఉద్యోగులకు మెరుగైన వేతనాలను ఇస్తామని మాట ఇచ్చి 11వ పిఆర్సి లో ఉన్న వేతనాల్లో కోత విధించి ఉద్యోగ, ఉపాధ్యాయులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని, అందులో భాగంగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 25 వేల కోట్ల ఆర్థిక బకాయిలను సైతం చెల్లించలేదని ఆరోపించారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో జీవో 117 ను ప్రవేశపెట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చిందనన్నారు. ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు మాసాలు అవుతున్నా ఉద్యోగుల సమస్యల పట్ల దృష్టి సారించలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జీవోను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వ పెద్దలు మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. ఆర్థిక బకాయిల చెల్లింపుల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి కనపరచడం లేదని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తున్నదని ఆరోపించారు. 2023 జూలై ఒకటో తేదీ నుండి 12వ పిఆర్సిని అమలు చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్సి చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ తన బాధ్యతలకు రాజీనామా చేసినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నూతన చైర్మన్ ను నియమించాలన్నారు, పిఆర్సి అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన మండలకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు అబ్దుల్ రహమాన్. అధ్యక్షుడు:ఆర్.వెంకట్రాముడు, సహాధ్య క్షులు–ఉసేనీ,కె.పద్మావతమ్మ,ఆర్థిక కార్యదర్శి: యస్.నరసింహులు, ప్రధాన కార్యదర్శి:యన్.నాగరాజు, కార్యదర్శులుగా జె.రంగన్న, వినోద్ కుమార్,టి.నాగరాజు,సురేంద్రబాబు,ఇస్సాక్, ఇందిరమ్మ, మహబూబ్ భాష,సురేష్ మహిళావిభాగం కన్వీనర్‌గా యం.ఉమాదేవి,అడిటర్ కె.రాజు,జిల్లాకౌన్సిలర్స్ జె.ఎల్లప్ప, కె.భాగ్యరాజు, వీరుపాక్షి, పరమేష్, మహేశ్వరి, అకడమిక్ విభాగం కన్వీనర్ యస్.ఆంజ నేయులు, సాంస్కృతిక విభాగం కన్వీనర్ వీరభద్రయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై అలసత్వాన్ని సహించం

- డిపిఓ పార్వతి

**వి.కోట అక్టోబర్ 19(ఆంధ్రపత్రిక):**గత వరం రోజులుగా అల్పపీడన ప్రభావంతో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు చేపడతామని చిత్తూరు డిపిఓ పార్వతి సిబ్బందిని హెచ్చరించారు. మండల కేంద్రమైన వి కోటలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆవాసాల మధ్య నీటి నిల్వలు ఉండకుండా చూడాలని, అన్ని చోట్లా ఫాగింగ్ చేపట్టి దోమల నివారించాలని సూచించారు. ప్రతి గ్రామానికి వెళ్లి త్రాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, మురుగునీటి కాలువలు శుభ్రపరిచి వ్యర్థాలను ఊరిచివరకు తరలించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా 100% ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు. నూతనంగా విధుల్లో చేరిన పంచాయతీ సిబ్బంది విధిగా గ్రామపంచాయతీ కార్యాలయంలో 34 రికార్డులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నిధులను నిర్దేశించిన పనులకే కేటాయించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.గ్రామ అభివృద్ధికి పంచాయతీ కార్మికులే మూల స్తంభాలని వారి సంక్షేమం



గ్రామపంచాయతీ బాధ్యతని గుర్తుచేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరన్, స్థానిక సర్పంచ్ పిఎన్ లక్ష్మి,ఈవో శివ శంకరయ్య, ఇంచార్జ్ ఈవోపీఆర్ డి.వెంకటరమణ, పంచా యతీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

# శశికుమార్ రెడ్డిని పరామర్శించిన రెడ్యం

## డాక్టర్ రితికతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరిన రెడ్యం



**ఖాజీపేట,అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** హైదరాబాద్ పట్టణంలోని సనత్ నగర్‌లో ఇ. ఎస్.ఐ.సి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని సి.టి. వి.ఎస్ వార్డులో ఊపిరితిత్తులకు చికిత్స తీసుకుంటున్న ఖాజీపేట మండలం తుడుమల దిన్నె గ్రామానికి చెందిన మా సమీప బంధువు సానేపల్లి.శశి కుమార్ రెడ్డిని శనివారం సాయంత్రం వైసీపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పరామర్శించి సంబంధిత వైద్యు రాలు డాక్టర్ రితికతో చర్చించి మెరుగైన వైద్య సేవలు అందిం చాలని కోరారు. పేషెంట్ శశి కుమార్ రెడ్డికి ధైర్యం చెప్పి త్వరితగతిన కోలుకో వాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు రెడ్యం తెలిపారు.



# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కోట్ల

## వరద బాధితుల కోసం 32 లక్షల చెక్కును అందజేసిన కోట్ల..

**డోన్, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను శనివారం విజయవాడలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వరద బాధితుల సహాయం కోసం ప్రజల నుంచి సేకరించిన 32 లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి అందజే శారు. అదేవిధంగా 12 లక్షల రూపాయల విలువచేసే 2500 కిట్లను అందజేశారు. గత నెల రోజుల క్రితం విజయ వాడలో సంభవించిన వరద బీభత్సానికి గురై వేలాదిమంది నిరాశరులైన సంగతి తెలిసిందే.

ఈ సందర్భంగా బాధితులను ఆదుకునేందుకు తమ వంతుగా డోన్ నియోజకవర్గం నుంచి 32 లక్షల రూపాయలను 12 లక్షల విలువ చేసే వస్తువులను పార్టీ కార్యాలయానికి అందజేశామని ఎమ్మెల్యే కోట్ల తెలిపారు. వరద బాధితుల కోసం ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కోట్లను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్లతో పాటు తనయుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి, కేడీసీఎంఎస్ మాజీ కర్నూలు జిల్లా చైర్మన్ లక్క సాగరం లక్ష్మారెడ్డి, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస బట్టు తదితరులు పాల్గొన్నారు.

# దర్గాగా అర్ అండ్ బి రోడ్డు కబ్జా

- కుంచించుకు పోతున్న అర్ అండ్ బి రోడ్డు.
- గూడూరు - వెంకటగిరి మార్గంలో యథేచ్ఛగా అక్రమాలు..
- ఉదాసీనతగా వ్యవహరిస్తున్న అర్ అండ్ బి అధికారులు.
- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న స్థానిక ప్రజలు.



గూడూరు-వెంకటగిరి రహదారిలోని చెన్నూరు కటలమ్మ గుడి ప్రాంతం లోని పంచ ముఖ ఆంజనేయ స్వామి పక్కన ఉన్న బస్‌స్టాండ్ పక్కన ఉన్న అర్ అండ్ బి రోడ్డును అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు. అర్ అండ్ బి స్థలాన్ని ఇప్పటికే ఆక్రమించుకొని మట్టిని సైతం అక్కడ ఏర్పాటు చేసుకొని ఉన్నారు. ప్రస్తుతం చెన్నూరుకి చెందిన ఓ వైసీపీ నాయకుడు ఆ స్థలాన్ని తాత్కాలిక అంగల్లు కి ఇచ్చి నెల బడుగలు కూడా వసూలు చేసుకుంటున్నాడు అని గ్రామస్థులు వాపోతున్నారు. త్వరలో అక్కడ శాశ్వత కట్టడాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఈ మార్గంలో పలు ప్రమాదాలు జరిగాయి..మమల్ని ఎవరు ఏమి చేయలేరు మాకు స్థానిక నాయకులు, అధికారుల అండ దండలు ఉన్నాయనీ బహిరంగంగా వాపోతున్నారు.అర్ అండ్ బి అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇక నైనా అర్అండ్‌బి అధికారులు నిద్ర వాస్థను వీడి అర్ అండ్ బి స్థలాలను రక్షించు కోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన బాధ్యత అధికారుల దే. సి.పి.ఎం నియోజక వర్గ ఇన్చార్జి శ్రీనివాసులు. అక్రమార్కుల చెర నుండి ప్రభుత్వ స్థలాలను కాపాడ వలసిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. అర్ అండ్ బి అధికారులు ఇకనైనా స్పందించి అర్ అండ్ బి స్థలాన్ని, రోడ్డును కాపాడాలని కోరారు.

# చెరువులను తలపిస్తున్న బద్వేల్ త్యాగరాజు కాలనీ రోడ్లు

## ప్రజా ప్రతినిధులకు చెప్పినా లేని ప్రయోజనం: ప్రజల ఆవేదన యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన




**బద్వేల్, అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక):** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న త్యాగరాజ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు లేక వర్షపు నీళ్ళు వస్తే మురుగు కాలువలలోని నీళ్లన్నీ నిలబడి పోతున్నాయని మరో విజయవాడలో వరదలాగా తలపిస్తున్న తీరుగా మారిందని ఎన్ని దఫాలుగా ప్రజాప్రతినిధులకు తెలియజేసినప్పటికీ ఫలితం లేదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని ఆవేదన వ్యక్తం చేశారు ఈరోజు ఉదయం డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో త్యాగరాజు కాలనీలో పర్యటించి అక్కడే నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ త్యాగరాజ కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుండి రోడ్డు సౌకర్యం లేక మురుగు కాలువలలోని నీళ్లు మరియు వర్షపు నీళ్ళు వస్తే ఇళ్లల్లోకి వస్తున్నాయని దాని ద్వారా విష జ్వరాలు పాములు తేళ్లు వస్తున్నాయని ఇంట్లోంచి బయటికి రావాలంటే మోకాళ్ళ లోతు నీళ్లలో బయటికి రావాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వంలో గడపగడపకు మన కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కు మరియు మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లకు కమిషనర్ కు తెలియజేసినప్పటికీ రోడ్లు వేస్తాము టెండర్లకు పిలిచి తక్షణమే సిమెంట్ రోడ్డు మరియు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఆ హామీలు నిలబెట్టుకోవడంలో ప్రజా ప్రతినిధులతో సహా రాజకీయ నాయకులు విఫలమయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఓట్లు కోసం మా కాలనీలోకి వచ్చి ఓట్ల అడిగి ఓట్లు వేయించుకున్న తర్వాత ఈ పక్కకు వచ్చే నాధుడే లేదని అక్కడ ఉన్నటువంటి ప్రజలు వాపోతున్నారు మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలు నిధులు వచ్చినప్పటికీ ఆ నిధులతో అయినా ఈ రోడ్డుకు మోక్షం వస్తుందేమో అని అందరం ఎదురు చూశామన్నారు కానీ రాజకీయ నాయకుల ఇల్లు దగ్గర మాత్రం విశాలంగా సిమెంట్ రోడ్లు వేసుకోవడం జరిగిందని పేదలు నివసించే చోట సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు వర్షాలు వస్తే త్యాగరాజు కాలనీ జలమయం అవుతున్న త్యాగరాజు కాలనీకి అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన కానీ ఫలితం మాత్రం శూన్యమని వారు తెలిపారు గత మూడు రోజుల క్రితం కమీషనర్ కు ఇక్కడ ఉన్నటువంటి కాలనీ ప్రజలు వెళ్లి అర్జీ ఇవ్వడం జరిగిందని అయితే వెంటనే అక్కడికి మున్సిపల్ సిబ్బందిని పంపించి వాటర్ పోయేలా చేస్తామని చెప్పడం జరిగిందని కానీ మున్సిపల్ అధికారులు వచ్చి మాకు ఈ వాటర్ ఎటు పోయేదానికి లేదు మాకు సంబంధం లేదు అంటూ మీరే 50 ట్రిప్పులు మట్టి తోలుకొని రోడ్డు వేసుకోండి అని చెప్పి వెళ్లిపోవడం జరిగిందని వారు తెలిపారు అయితే సాయంకాలం జెసిబి ని పంపిస్తామని చెప్పారు కానీ పంపలేదు మరల ఫోన్ చేయగా మనసులను పంపిస్తామని చెప్పారు మరుసటి రోజు ఫోన్ చేయగా మోటర్ పెట్టి వాటర్ తొలగిస్తామని చెప్పారు కానీ ఇప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా రాలేదు పనిచేయలేదు అంతేకాకుండా ఇది మా పరిధిలోకి రాదు ఆర్డీఓ దృష్టికి వెళ్లండి అని తలతిక్క సమాధానం చెప్పి అక్కడినుండి మున్సిపల్ అధికారులు వెళ్లిపోవడం జరిగింది అయితే మేము ఇంటి పన్నులు కులాయి పనులు మున్సిపాలిటీలో కడుతున్నాం కాబట్టి మీరే చేయాల్సిన బాధ్యత మీకు లేదా అని వారు ప్రశ్నించారు ఎలక్షన్ సమయంలో ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు మేమే దగ్గరుండి చేయిస్తాం రోడ్లు వేయిస్తాం అని హామీలు చెప్పి ఇంతవరకు ప్రజల దగ్గరకు వచ్చి మేము చెప్పిన మాట నిలబెట్టుకున్నామా లేదని వచ్చి చూసినటువంటి వ్యక్తుల లేరన్నారు ఈ విషయాన్ని ఆర్డీవో దృష్టికి మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని అవసరమైతే అక్కడ ఉన్నటువంటి ప్రజలతో కలిసి డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్.కె.ఆదిల్ రూరల్ కార్యదర్శి బాల గురయ్యా పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ ఖలీల్ భాష సహాయ కార్యదర్శులు సురేష్ మాపిరా తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక



**చౌడేపల్లి, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చిత్తూరు జిల్లా స్థాయిలో ఎస్జీఎఫ్ కబడి సెలక్షన్స్ నిర్వహించారు. అండర్ 17 బాలికల పోటీల్లో పల్లవి, లిఖిత, సనపంచల, లోహిత, సోఫియా, అంజుమ్, హేమావతి, హేమశ్రీ, శాలిని, భాగ్యశ్రీ, కౌసల్య, సంధ్య, అనిత, డోలశ్రీ, నందిని, రమ్యలు ఎంపిక అయ్యారు. అదేవిధంగా బాలుర విభాగంలో సందీప్, తిరుమ లేష్,యాదవ్, మహేంద్ర నాయుడు, మనోజ్, నిరంజన్, జాన్పీటర్, చరణ్, సంజయ్దర్శన్ ,శివకేశవులు, అండర్ 17 బాలుర జట్టుకు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కేసి నవీన్ బాబు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వసంతవాణి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుధాకర్, వైస్ చైర్మన్ రాధిక, కబడ్డీ రామచంద్ర, పీడీలు వెంకటేష్, అజయ్, సురేష్, నితిన్, మధులత, ప్రధానోపాధ్యాయులు నాగరాజ రెడ్డి, నాయకులు మనిసింగ్, అర్జున్, పవన్ కుమార్, రెడ్డిప్రసాద్, పిఈటి.రాజేంద్ర, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**బద్వేలు అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** మైదుకూరు రోడ్డులో గల అన్నా క్యాంటీన్"ను బద్వేలు మున్సిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి పరిశీలించారు. నాణ్యత తగ్గకుండా జాగ్రత్తగాతీసుకోవాలన్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించిన సమయపాలన పాటించడంతో పాటు క్యాంటీన్ లోపల,చుట్టూపరిశుభ్రత, ప్లేట్స్ పరిశుభ్రత,మరియు సిబ్బంది యొక్క పనితీరు వంటి అంశాల ఆరాతీశారు.సిబ్బంది సమయ పాలన, సంయనం, పరిశుభ్రత తప్పక పాటించాలని అన్నా క్యాంటీన్ లో పనిచేసే సిబ్బందికి సూచించారు.

# దొంగలించబడ్డ సొత్తు స్వాధీనం

## - రాజనాల బండ మహిమగా విశేష పూజలు



**చౌడేపల్లి, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** దొంగలించబడ్డ నగలు లభ్యం కాగా రాజనాల బండ ప్రసన్న ఆంజనేయస్వామి మహిమగా భక్తులు విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వారి కథనం మేరకు... అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం, మండలం చెరుకువారిపల్లికి చెందిన అజయ్బాబు, ఇంట్లో 5 నెలల క్రితం రూ.5 లక్షలు విలువ చేసే బంగారం రూ 25 వేల నగదు దొంగలించబడింది.ఎక్కడ వెతికిన ప్రయోజనం కనిపించకపోవడంతో రాజనాల బండను ఆశ్రయించారు. అనుమానితులను పిలిపించి విచారించారు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్వామివారి మహిమను తెలుసుకొని తనే దొంగలించానని సమయం ఇవ్వాలని తెలపడంతో పెద్ద మనుషులు అతనికి సమయం ఇచ్చారు. అయితే నెలలు గడుస్తున్న ఇవ్వకపోవడంతో మరల అతన్ని రాజనాల బండ పైకి పిలిపించి ప్రమాణం చేయిస్తామని తెలుపుగా భయపడ్డ అతను 42 గ్రాముల బంగారం గొలుసు 20 గ్రాముల గాజులను సొంతదారులకు ఇచ్చేశారు. కాలయాపన అయినప్పటికీ తమ సొమ్ము లభ్యమైనందున స్వామి వారి మహిమగా వారు తరలివచ్చి ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు ఈశ్వర్, టీటీడీ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వానికి మద్యం మీద ఉన్నశ్రద్ధ మహిళల రక్షణపై లేదు

## రాయలసీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తస్లీమ్,లక్ష్మీ దేవి..



**కడప, అక్టోబర్ 19 (ఆంధ్రప్రతి):** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని రాయల సీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తస్లీమ్,లక్ష్మీ దేవిలు మండిపడ్డారు శనివారం నగరంలోని ఆసంఘం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మంచి కూటమి ప్రభుత్వం' పేరిట మద్యం దుకాణా లను ఏ నిబంధనలు లేకుండా అనుమతించడాన్ని వారు తప్పుబ ట్టారు. గత మూడు రోజులుగా రాష్ట్రంలో అనేకచోట్ల నిబంధనలు పాటించకుండా, ముందస్తు ప్రకటనలు లేకుండా మద్యం షాపులు ఏర్పాటు చేయడాన్ని మహిళలు, వివిధ వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్నా ఈ కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు ఈ ప్రభుత్వానికి మహిళలకు మహిళల పట్ల చిత్తశుద్ధి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో షాపులు ఎక్కడ పెట్టాలనే విషయం స్పష్టం చేసి లైసెన్సులు జారీ చేసేవారని, కూటమి ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరించడం ఎవరి సంక్షేమం కోసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మద్దతుదారుల లాభాలు, ప్రభుత్వ ఆదాయం తప్ప మత్తు పదార్థాలు తాగడంతో మహిళలపై చిన్నారులపై వృద్ధులపై తాగిన మైక్యంలో అత్యాచారాలు ఇపురీతంగా పెరిగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మరోపక్క ఇళ్లల్లో దాడులు, తాగిన మైకంలో మంచి చెప్పే వారి పైన కూడా దాడులు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని వారన్నారు. దీనికి తోడు రకరకాల హింసలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మంచి మద్యం మత్తును కలిగించ దా, ఆ పేరుతో 800 షాపులను పెంచడం మద్యపానాన్ని ప్రోత్స హించడమే అవుతుందన్నారు. మద్యం షాపుల్లో వాటాలు అక్రమంగా పొందుతున్న ఎమ్మెల్యేలు విచ్చలవిడిగా అక్రమ అమ్మకాలను ప్రోత్సహించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజల ఘోష ఆలకించి మద్య నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# తెలుగు భాష అమలుకు వినతి

## డా.తవ్వా వెంకటయ్య



**ఖాజీపేట్,అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో తెలుగు భాష అమలు తీరు ఐదు శాతం కూడా లేదని విశ్వవిద్యాలయ ఉపకులపతి చొరవ తీసుకొని అంతర్గత పరిపాలన వ్యవహారాల్లోనూ విశ్వ విద్యాలయ అనుబంధ కళాశాలల్లోనూ తెలుగు భాష అమలు చేయాలని శనివారం రోజున యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే.కృష్ణారెడ్డికి, యోగి విశ్వవిద్యా లయం పాలకమండలి సభ్యులు, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల.మల్లికార్జున రెడ్డికి ఆంధ్రప్రదేశ్ అధికా ర భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా. వెంకటయ్య విన్నవించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో తెలుగు భాష అమలు జరపాలని అలాగే విశ్వవిద్యాలయ పరిధిలో ఉన్న అనుబంధ కళాశాలలో ప్రతినెల ఒక సాహితీ కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించేలా విశ్వవిద్యాలయ ఉపకులపతి అనుబంధ కళాశాలలకు ఆదేశాలు జారీ చేయాలని డా.తవ్వా వెంకటయ్య కోరారు. ఈ సందర్భంగా ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడు తూ విశ్వవిద్యాలయ పరిధిలో తెలుగు భాష అమలు కోసం పాలక మండల సభ్యులుగా తాను చొరవ తీసుకుంటానని వెల్లడించారు. ఉపకులపతి ఆచార్య కే కృష్ణారెడ్డి మాట్లాడుతూ దీనిని వీలైనంత త్వరగా అమలు జరిపి తెలుగు భాష అమలకు కృషి చేస్తానన్నారు. తమ విశ్వవిద్యాలయ పరిధిలో ఉన్న అను బంధ కళాశాలకు తక్షణమే ఆదేశాలు జారీచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా డా.తవ్వా వెంకటయ్య పాలకమండలి సభ్యులకు, ఉపకులపతి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేరస్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**కడప,అక్టోబర్ 19 (ఆంధ్రప్రత్రిక):** జిల్లాలోని పెండ్లిమర్రి మండలం యాదవాపురానికి చెందిన ఆదిమూలం శ్రీనివాసు హత్య కేసులో ప్రధాన నిందితులు నాగపుల్లారెడ్డి,చిన్న పుల్లారెడ్డిలను అరెస్టు చేయకుండా పోలీసులు నిందితులపై ప్రేమ చూపటం సరైనది కాదని వెంటనే దోషులను అరెస్టు చేయకపోతే ఆందోళన తప్పదని భారతకమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )జిల్లా కార్యదర్శి గాలిచంద్ర హెచ్చరించారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి చెందిన భూకబ్జా దారులు ఏప్రిల్ 2వ తేదీన ఆదిమూలం శ్రీనివాసులును అత్యంత కిరాతకంగా హత్య చేసి చంపేశారని ఆరోపించారు. భూ వివాదం పరిష్కారం చేయాలని గత ప్రభుత్వంలో అనేకసార్లు పోలీసులకు,రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసినా పోలీసులు రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు కొమ్ము కాశారని విమర్శించారు చివరికి అధికారులు ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఒక ప్రాణం పోయిందని ఆవేదం వ్యక్తం చేశారు. హత్య జరిగి ఆరు నెలలు అవుతున్నా



ఇంతవరకు ప్రధాన నిందితులను ఇంకా అరెస్టు చేయకుండా పోలీసులు నేరస్తులపై ప్రేమ చూపిస్తున్నారన్నారని చెప్పారు. గతంలో పెండ్లిమర్రి ఎస్ఐగా పనిచేసిన పోలీసు అధికారి హత్య కేసును ప్రమాదంగా మార్చే ప్రయత్నం చేస్తే సస్పెండ్ గురి అయ్యారని గుర్తు చేశారు గతంలోని సిఐ, డీఎస్పీలు కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారని వీటిపై ఆందోళన చేస్తే అదనపు ఎస్.పి.వెంకట రాముడు నేతృత్వంలో ప్రత్యేక విచారణ బృందం (సిట్) వేశారన్నారు. సిట్ విచారణ చేపట్టి ఏం చేసిందో ఇప్పటికి తెలియదన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే నేరస్తులతో చేతులు కలపడం సరి కాదన్నారు. ప్రజలకు సమస్యలు వస్తే పోలీసుల దగ్గరికి వస్తారు అటువంటిది పోలీసులే రక్షణ కల్పించకపోతే పోలీసు వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లుతుందన్నారు భాదితులు భూమి వివాదం పరిష్కారం చేయాలని హత్య కేసులో ప్రధాన నిందితులు నాగపుల్లారెడ్డి, చిన్న పుల్లా రెడ్డిలను అరెస్ట్ చేసి మాకు ప్రాణ రక్షణ కల్పించాలని పోలీసు అధికారులకు రెవెన్యూ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. ఎన్డీయే కూటమి (టిడిపి) ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయినా పోలీసులు అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు మరో వైపు నేరస్తులు బాధితులను సాక్షులను, బంధువులను, గ్రామస్తులను చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు హత్య కేసులో ప్రధాన నిందితులను అరెస్టు చేయకుండా వారిపై పోలీసులకు ప్రేమ ఎందుకు చూపిస్తున్నారో చెప్పాలన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం తోపాటు పోలీసు ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు వచ్చినా పెండ్లిమర్రి పోలీసులు నిందితులను అరెస్టు చేయకుండా కాలయాపన చేయటానికి అంతర్యం ఏమిటో పోలీసులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాన నిందితులను నాగ పుల్లారెడ్డి చిన్న పుల్లారెడ్డి లను వెంటనే అరెస్టు చేయకపోతే అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెసి.బాదుల్ల, వి.గంగా సురేష్, బాధితులు ఆదిమూలం చిన్న సుబ్బరాయుడు, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైద్యం ఎక్కడ..?

(మొదటిపేజీ తరువాయి)

మండలంలో ప్రబలిన అతిసార ఘటనలే ప్రత్యక్ష ఉదాహరణ అంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎక్స్(ట్విట్టర్) వేదికగా వ్యాఖ్యానించారు.11 మంది చనిపోయినా, వందల సంఖ్యలో బాధితులున్నా చంద్రబాబు ప్రభుత్వం నిద్ర వీడడం లేదని విమర్శించారు. సమీపంలోనే ఉన్న విజయనగరం, విశాఖపట్నంల్లో మంచి ఆస్పత్రులు ఉన్నా స్థానిక పాఠశాలలోని బెంచీలమీద చికిత్స అందించడం దారుణమన్నారు. నాణ్యమైన అత్యవసర వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. లిక్కర్, ఇసుక స్కాంల్లో నిండామునిగిపోయిన ప్రభుత్వ పెద్దలు ప్రజల కష్టాలను గాలికొదిలేశారన్నారు. ఇప్పటికే 104, 108 వ్యవస్థలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కూటమి సర్కారు వచ్చాక వీరికి సరిగా జీతాలు కూడా రావడం లేదన్నారు. ఆరోగ్యశ్రీ నిర్వీర్యం అయిపోయిందన్నారు. దాదాపు రూ.1800 కోట్ల బకాయిలు గత మార్చినుంచి పెండింగ్‌లో పెట్టారని జగన్ తెలిపారు. ఆరోగ్య ఆసరాను పూర్తిగా ఎత్తివేశారన్నారు. జీరో వేకెన్సీ పాలసీకి మంగళం పాడారని ఆయన పేర్కొన్నారు. సీహెచ్‌సీల్లో స్పెషలిస్టు డాక్టర్లను తీసివేశారన్నారు. విలేజ్‌క్లినిక్స్, పీహెచ్‌సీలను నిర్వీర్యం చేశారని విమర్శలు గుప్పించారు. ఫ్యామిలీ డాక్టర్ ఊసేలేదన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో నాడు-నేడు పనులు నిలిచిపోయాయన్నారు. కొత్త మెడికల్ కాలేజీలను అస్తవ్యస్తం చేశారన్నారు. స్కాంలు చేస్తూ అమ్మడానికి సిద్ధమవుతున్నారని వైఎస్ జగన్ అన్నారు. తనవారికి కట్టబెట్టేందుకు చంద్రబాబు వాటిని ప్రయివేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పులు ప్రజల ప్రాణాలమీదకు వస్తున్నాయని.. ఇప్పటికైనా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. డయేరియా బాధిత గ్రామాల్లో మంచి వైద్యం, తాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## తిరుమల బ్రేక్ దర్శనాలకు వెసలుబాటు

(మొదటిపేజీ తరువాయి)

సిఫారసు లేఖలపై రోజుకు రెండు వీఐపీ బ్రేక్ దర్శనాలు ఇవ్వాలని చంద్రబాబు హామీ ఇచ్చారు. తిరుమ లలో శ్రీవారి వీఐపీ దర్శనానికి ఎమ్మెల్యేల నుంచి రోజుకు ఒక సిఫారసు లేఖను మాత్రమే అనుమతిస్తున్నారు. దీని స్థానం లో రెండో లెటర్‌ను కూడా అనుమతించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. రెండో సిఫారసు లేఖను అనుమతించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాగే వారానికి ఆరు రోజులు కూడా వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యేల సిఫారసు లేఖలపై ఇచ్చే వీఐపీ బ్రేక్ దర్శనాల పరిమితిని పెంచబోతున్నట్లు వస్తున్న వార్తలతో భక్తుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

## శారదాపీఠానికి ఎపి ప్రభుత్వం భారీ షాక్

(మొదటిపేజీ తరువాయి)

శ్రీవారి సన్నిధిలో శారద పీఠం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీకి ఆదేశాలు ఇచ్చింది. విశాఖలో15 ఎకరాల స్థలం విలువ రూ.220 కోట్లు అయితే కేవలం రూ.15 లక్షలకు స్వాము లోరీ పీఠానికి గత ప్రభుత్వం ఇచ్చేసిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ స్థలంపై దర్యాప్తు చేపట్టింది. విశాఖ నుంచి వచ్చిన నివేదికను కూటమి ప్రభుత్వంలోని కొందరు నేతలు తొక్కి పెట్టినట్లు సమా చారం. వెంటనే ఫైల్ తెప్పించుకొని అధికారులపై సీరియస్ అయ్యారు. ఆపై నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే విధంగా ఉన్న భూమిని కట్టబెట్టడాన్ని రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ప్రభుత్వం సోమవారం అధికారికంగా ఉత్వర్వులను జారీ చేయనుంది. అలాగే తిరుమల శ్రీవారి సన్నిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పీఠం నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీకి ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## నీటి నుంచి బయటపడని చెన్నైవాసులు

(మొదటిపేజీ తరువాయి)

వాననీటిలోనే కాపురం చేస్తున్నారు. నగర శివారు ప్రాంతాలైన చోళవరం, రెడ్‌హిల్స్, వేళచ్చేరి, ఆవడి, తాంబరం, ముడిచ్చూరు, ముగిలివాక్కం తదితర ప్రాంతాల్లో ఇళ్లచుట్టూ చేరిన నీటిలోనే అవస్థలు పడుతున్నారు. రెడ్‌హిల్స్ సమీపం కుమరన్ నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్నవారిని అగ్నిమాపక సిబ్బంది రబ్బరు పడవల్లో తరలిస్తున్నారు. ఇదే విధంగా శ్రీరామ్‌నగర్, మీనాక్షి నగర్, సన్‌సిటీ మహామేరు నగర్, పాడియనల్లూరు, సెంథిల్‌వేలన్ నగర్ మధురవాయల్, వానగరం, అంబత్తూరు పారిశ్రామిక వాడ, తాంబరం సమీపం ముడిచ్చూరు ప్రాంతాల్లోనూ మూడు రోజులుగా వాననీటిలోనే స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు కూడా నిలిపివేశారు. దీంతో నిత్యావసర సరకుల కోసం స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ కార్మికులు ఈ ప్రాంతాల్లో దోమలబెడద నివారించేం దుకు ఫాగింగ్ చేస్తున్నారు.

## కడప జిల్లాలో దారుణం

**కడప,అక్టోబరు 19(ఆంధ్రపత్రిక):** వైఎస్సార్ జిల్లాలో దారుణం జరగింది. బద్వేల్ సమీపంలోని గోపాలపురం సెంచరీ ప్లైవుడ్ వద్ద దారుణమైన ఘటన చోటు చేసుకుంది. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై విఘ్నేష్ అనే యువకుడు తీసుకెళ్లి ముళ్లపొదల వద్ద ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో సమీపంలో పొలం వద్ద పనులు చేసుకుంటున్న స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. తీవ్రగాయలపాలై కొన ఊపిరితో ఉన్న విద్యార్థినిని బద్వేల్ ఆసుపత్రికి, అక్కడి నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హుటాహుటిన ఘటనస్థలానికి బయలు దేరారు. నిందితుడు విఘ్నేష్ కోసం 4 ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కొంతకాలంగా ఇరువురు సాన్నిహిత్యంగా ఉండి ఇటీవల యువకుడు మరో యువతిని వివాహం చేసుకోన్నాడు. ఇదే విషయమై ఇరువురి మధ్య ఘర్షణకు దారితీసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడు దొరికితేనే పూర్తి సమాచారం తెలుస్తుందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న బద్వేల్ గ్రామీణ పోలీసులు తెలిపారు. కాగా 60శాతం వరకు విద్యార్థిని గాయపడిందని వెల్లడించారు. ప్రేమ పేరుతో 8వ తరగతి నుంచే విఘ్నేశ్ .. తమకు కుమార్తెను వేధిస్తున్నాడని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. అతనికి వివాహమైనా వేధింపులు ఆపలేదని, ఇవాళ పెట్రోల్ పోసి నిప్పంటించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని నుంచి జిల్లా జడ్జి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. 'గాయపడిన ఇంటర్ విద్యార్థినికి కడప రిమ్స్‌లో చికిత్స కొనసాగుతోంది. 80శాతం గాయాలయ్యాయి. చిన్నప్పటి నుంచి ఇద్దరికి పరిచయం ఉంది. ఇద్దరూ బద్వేలు రామాంజనేయనగర్‌కు చెందినవారే. తనను కలవాలని విద్యార్థినికి విఘ్నేశ్ ఫోన్ చేశాడు. కలవకపోతే చనిపోతానని ఆమెను బెదిరించాడు. ఇద్దరూ పీపీకుంట చెక్‌పోస్టు సమీపంలోని ముళ్ల పొదల్లోకి వెళ్లారు. విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించి విఘ్నేశ్ పరారయ్యాడు. నిందితుడి ఆచూకీ కోసం నాలుగు బృందాలతో గాలింపు చేపట్టాం' అని కడప ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ దాడి ఘటనపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడారు. ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని అధికారులను ఆదేశించారు.

## 4 నెలల సమయం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే.. వైద్యారోగ్య సేవలపై దాని ప్రభావం పడకూడదని ఆమె వ్యాఖ్యానించారు. వైద్యులు తమ ముందుకు తెచ్చిన డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చామని, మిగతా వాటి కోసం 3-4 నెలల సమయం ఇవ్వాలని మమత వైద్యులను కోరారు. ఈ విషయంపై చర్చలకు రావాలని మరోసారి జూనియర్ వైద్యులకు పిలుపునిచ్చారు.జూనియర్ డాక్టర్లు సోమవారం ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు రావాలని మమత మరోసారి ఆహ్వానించారు. ఆర్జీకర్ ఆసుపత్రి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యుల వేదిక వద్దకు శనివారం చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ వెళ్లారు. ఈ సమయంలో సీఎం వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. వైద్యులు చేసిన పలు డిమాండ్లను నెరవేర్చడానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

## సీనియర్ సిటిజన్లకు ఊరట..

(మొదటిపేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ ఉప సంఘం భేటీలో దీనిపై చర్చ జరిగింది. దీనివల్ల రూ.22వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరనుంది. ప్రస్తుతం 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాటిల్‌పై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నారు. దీన్ని 5 శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. అలాగే రూ.10 వేల్లోపు ధర కలిగిన సైకిళ్లపై 12 శాతం 5 శాతానికి తగ్గించేందుకు ఈ సమావేశంలో నిర్ణయించారు. నోట్ బుక్స్‌పైనా జీఎస్టీని 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ఈ నిర్ణయాలను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే ఆ మేర ఊరట కలగనుంది.అలాగే, రూ.15 వేలు కంటే అధిక విలువ కలిగిన షూస్, రూ.25వేల కంటే ఎక్కువ ధర ఉన్న చేతి వాచ్‌లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని ఉప సంఘం ప్రతిపాదించింది. మొత్తం ఈ భేటీలో 100 వస్తువులకు సంబంధించి జీఎస్టీ రేట్లను చర్చించారు. 12 శాతం పన్ను పరిధిలో ఉన్న చాలా వస్తువులపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. దీంతో పాటు 18 శాతం శ్లాబులో ఉన్న హెయిర్ డ్రైయర్లు, హెయిర్ కర్లర్లు, బ్యూటీ, మేకప్ సామగ్రిపై ఉన్న జీఎస్టీని మళ్లీ 28 శాతం శ్లాబులోకి చేర్చాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ప్రస్తుతం జీఎస్టీలో 5, 12, 18, 28 శాతం చొప్పున నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి. అవసరమైన వస్తువులను తక్కువ శ్లాబులో, లగ్జరీ వస్తువులను ఎక్కువ శ్లాబులో ఉన్నాయి. కొన్ని వస్తువులకు 28 శాతం జీఎస్టీతో పాటు అదనంగా సెస్సు కూడా విధిస్తున్నారు. వివిధ రకాల వస్తువులపై విధిస్తున్న సగటు జీఎస్టీ రేటు 15.3 శాతం దిగువకు చేరిన వేళ.. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరించాలని నిర్ణయించారు. ఇదిలావుంటే పూర్తి స్థాయిలో బీమా కవరేజీ అందించే టర్మ్ పాలసీలతో పాటు, సీనియర్ సిటిజన్ల కోసం తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలకు ఊరట లభించే అవకాశం

# దేవతల రాజధాని అమరావతి

(మొదటిపేజీ తరువాయి)



ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'చరిత్రను తిరగ రాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. ముందుచూపుతో ఆనాడే సైబరాబాద్‌లో 8 వరుసల రోడ్లు వేశాం. శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని, సమాజ హితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైకాపా ప్రభుత్వంపై గట్టిగా పోరాడారని అన్నారు. 'రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని.. ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వెల్లడించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అభినందించిన సీఎం... భూసేకరణ లో మంత్రి నారాయణ చాకచక్యంగా వ్యవహరించారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు బావుంటుందని రైతులు ఇంత పెద్ద ఎత్తున భూమి ఇచ్చారని తెలిపారు. దాదాపు 4300 ఎకరాలు భూ సేకరణ చేశామని... మీరు సమాజహితం కోసం భూమి ఇస్తే గడచిన ప్రభుత్వం అమరావతి రైతాంగంను చాలా బాధపెట్టిందని మండిపడ్డారు. రైతు మహిళలు వీరోచితంగా పోరాడారని.. రాణి రుద్రమ కన్నా వీరోచితంగా పోరాడారని కొనియాడారు. ' మీరు పడిన ఇబ్బందులు నేను చూశాను.. మీ ఉద్యమం కోసం జోలేపట్టి ఆర్థిక సాయం చేశాం. న్యాయస్థానం నుంచి దేవస్థానంకు వెళితే అడ్డుకున్నారు మీరు రోడ్డుపై భోజనం చేశారు. దైవ నిర్ణయం...ఈ భూమి పవిత్రమైనది. ప్రపంచంలోని అన్ని క్షేత్రాల్లో పవిత్ర మట్టి, నీరు తెచ్చాం. ఈ బిల్డింగ్‌ను వెంటనే కాస్త మార్పులు చేర్పులతో 160 కోట్లతో దీన్ని ప్రారంభించాం. నాలుగు నెలల్లో పనులు ప్రారంభిస్తాం అన్నారు. 121 రోజున మరల వచ్చి ఈ భవనాన్ని ప్రారంభిస్తాం. రాష్ట్రానికి నడిబొడ్డున అమరావతి ఎటు చూసినా 12 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. విశాఖపట్నం, కర్నూలు వెళ్లి అమరావతి ఏకైక రాజధాని అని చెపుతున్న. విశాఖ ఆర్థిక రాజధానిగా, కర్నూలులో హై కోర్టు బెంచ్, పరిశ్ర మలు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికీ లీజ్ పీరియడ్ అయిపోయింది అందుకు కొంత సమయం తీసుకున్నాం. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రైతులకు కౌలుగా రూ. 222 కోట్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీలకు 5000 చొప్పున కూలీ ఇస్తున్నాం'అని వెల్లడించారు.'మన సంకల్పం చాలా గొప్పది...హైదారాబాద్ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు . అక్కడ సంపద సృష్టించాను. ఔటర్ రింగ్ రోడ్డు ఆధారంగా అక్కడి ప్రభుత్వం వేల కోట్లు సాధిస్తోంది. లక్ష కోట్లు అవుతుంది అని మాట్లాడారు. అమరావతికి డబ్బులు పెట్టక్కర్లేదు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ ఉండే క్యాపిటల్. రాజధాని ప్రారంభించాం మరలా రాష్ట్రమంతా, అమరావతిలోనూ రేట్లు పెరిగాయి. ప్రభుత్వ డబ్బులు ఒక్క రూపాయి అవసరం లేదు. నిన్న బెంగళూర్‌లో ఆయన ఇల్లు మునిగింది.... అమరావతి కాదు. వేరే వాడు చెడిపోవాలి అనుకుంటే మన మే చెడిపోతాం. అమరావతి అనే పేరు సబబు అని రామోజీరావు సూచించారు. నూటికి నూరు శాతం అమరావతిని ప్రజలు ఆమోదించారు. ఇది దేవతల రాజధాని. ఈ ప్రాంతంలో ఒక్క ఎండ తప్ప అన్ని అనుకూలతలే. బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో నగర నిర్మాణం చేయాలనుకున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## సిన్వర్ హతంతో పెద్ద నష్టమే

(మొదటిపేజీ తరువాయి)

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. సిన్వర్ మృతి బాధ కలిగిస్తోంది.. అయినప్పటికీ అతడు అమరుడు కావడంతో అంతా అయిపోయినట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ దాడిలో అతడు చనిపోయినా హమాస్ ఇంకా ఉనికిలోనే ఉందని.. ఎప్పటికీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 'శత్రువులు తమపై విపరీత దాడులకు పాల్పడుతున్నా సిన్వర్ దృఢ సంకల్పంతో వారికి ఎదురు నిలిచారు. వారి వ్యూహాలకు దీటుగా బదులిచ్చారు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిపిన దాడులకు సూత్రధారిగా వ్యవహరించి ఇజ్రాయెల్‌ను ఆయన దెబ్బ కొట్టిన తీరును ప్రపంచం ఎప్పటికీ మరిచిపోదు' అని ఖమేనీ అన్నారు. ఇజ్రాయెల్- హెజ్‌బొల్లాల మధ్య జరుగుతున్న పోరులో హమాస్ చీఫ్ నస్రల్లా మరణం తర్వాత లెబనాన్‌లోకి తన బలగాలను పంపేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఆ దేశ ఉన్నతస్థాయి అధికారిని ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఇటీవల ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడికి దిగిన సంగతి తెలిసిందే. దాదాపు 200 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. అనంతరం దీనిపై ఖమేనీ స్పందిస్తూ హమాస్ అప్పటి అధినేత ఇస్మాయెల్ హనియా, హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, నిల్ఫోరూషన్ మరణానికి ప్రతీకారంగా ఈ దాడులు చేపట్టినట్లు ప్రకటించారు. అయితే ఇరాన్ తమపై చేసిన క్షిపణుల దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమవు తున్నట్లుగా ఇజ్రాయెల్ పేర్కొంది. అదే జరిగితే తమ స్పందన మరింత తీవ్రంగా ఉంటుందని టెహ్రాన్ ఇప్పటికే హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు వార్తలు వచ్చాయి.

## తీరు మార్చుకోని కెనడా ప్రభుత్వం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 19 :** భారత్‌తో దౌత్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నా కెనడా వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పులేదు. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాంగమంత్రి మెలానీ జోలీ వల్లెవేశారు. అక్కడున్న మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై బురదజల్లే పక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు. వియన్నా కన్వెన్షన్ ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని మెలానీ వ్యాఖ్యలు చేశారు.

## మళ్లీ బాంబు బెదిరింపులు..

(మొదటిపేజీ తరువాయి)

ఆకాశ ఎయిర్, విస్తారా, స్పైస్ జెట్, స్టార్ ఎయిర్, అలయన్స్ ఎయిర్ విమానాలకు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. వీటిలో కొన్ని విమానాలను కూడా అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ముప్పులో ఉన్న విమానాలలో ఢిల్లీ, ముంబై నుండి ఇస్తాంబుల్‌కు ఇండిగో విమానాలు, జోథ్‌పూర్ నుండి ఢిల్లీకి విస్తారా విమానాలు ఉదయపూర్ నుండి ముంబైకి ఉన్నాయి. దుబాయ్-జైపూర్ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం శనివారం తెల్లవారుజామున విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. అయితే విచారణలో బాంబు బెదిరింపు బూటకమని తేలింది. విమానంలో మొత్తం 189 మంది ప్రయాణికులు ఉన్నారు. మరోవైపు ఢిల్లీ నుంచి లండన్ వెళ్తున్న విస్తారా విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీని తర్వాత విమానాన్ని ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. తప్పనిసరి భద్రతా తనిఖీల తర్వాత విమానాన్ని లండన్‌కు బయలు దేరింది.అక్టోబర్ 18న ఢిల్లీ నుంచి లండన్ వెళు తున్న విమానంకు సోషల్ మీడియా ద్వారా బాంబు బెదిరింపు వచ్చిందని ఎయిర్ లైన్స్ ప్రతినిధి ఒకరు తెలిపారు. దీంతో అధికారులకు సమాచారం అందించడంతో ముందుజాగ్రత్తగా విమానాన్ని ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు.ఆకాసా ఎయిర్‌కి శుక్రవారం కూడా బాంబు బెదిరింపు వచ్చింది. శుక్రవారం బెంగళూరు నుంచి ముంబై వెళ్లే విమానానికి (క్యూపీ 1366) బెదిరింపు వచ్చిందని ఎయిర్‌లైన్స్ తెలిపింది. భద్రతా ప్రోటోకాల్ ప్రకారం ప్రయాణీకులందరినీ విమానం నుండి దింపి తనిఖీ చేశారు. విమానయాన సంస్థ ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కూడా చెప్పింది. మరోవైపు ముంబై నుంచి ఉదయ్‌పూర్ వెళ్తున్న విస్తారా ఎయిర్‌లైన్స్ విమా నానికి కూడా బెదిరింపు వచ్చింది. ముంబై విమానాశ్రయంలో ల్యాండ్ అయిన తర్వాత విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.గత కొన్ని రోజులుగా సుమారు 40 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే విచారణలో అవన్నీ నకిలీవని తేలింది. అయితే ఈ బెదిరింపుల కారణంగా విమానాన్ని రద్దు చేయాల్సి వచ్చింది.

## గత ఐదేళ్లలో ఎపి దివాళా

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా మాట్లాడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు గుప్పించారు. మద్యం టెండర్లు, ఇసుక రవాణాలో దోపిడీ జరుగుతోందంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యా స్పదంగా ఉన్నాయని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. అమరావతిలో శనివారం ఆయన మాట్లాడుతూ.. జగన్ ధన దాహంతో రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేశారని అన్నారు. కూటమి సర్కార్‌లో పారదర్శకంగా జరిగిన మద్యం విధానంపై విమ ర్శలు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. 'ఎక్సైజ్ విభాగాన్ని నిర్వీర్యం చేసి వైసీపీ మద్యం పేరుతో దోచుకుంది నిజం కాదా? అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డులేకుండా చేసుకోవడం నిజం కాదా. తయారీ నుండి రిటైల్ అమ్మకాల వరకు అన్ని వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకొని ప్రభుత్వ షాపుల పేరుతో దోచుకున్నది నిజం కాదా? జగన్ కల్తీ మద్యం కారణంగా 50 లక్షల మంది కిడ్నీ, లివర్ సమస్యలతో సతమతమయ్యారు. ప్రభుత్వ షాపుల్లోనే వేలాది పసూ ఉల్లంఘనలు జరగడంపై ఏం సమాధానం చెబుతావు? ఎన్నడూ లేని విధంగా 2019-24 మధ్య అక్రమ మద్యం రవాణా కేసులు ఎందుకు ఎక్కువగా నమోదయ్యాయి? వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి ఇప్పుడు నీతులు చెప్పడానికి సిగ్గుపడాలి. రాష్ట్ర ఖజానాకు ఆదాయం తగ్గించి.. మీ ఆదాయం పెంచుకోవడం నిజం కాదా? కూటమి అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా ఉన్న మద్యాన్ని ఏపీలో అందుబాటులో ఉంచేలా పాలసీ తీసుకొచ్చాం అన్నారు. రూ.99 కే క్వార్టర్ అందించే ప్రయత్నం చేస్తున్నాం. రిటైర్డ్ జడ్జితో టెండర్ కమిటీ వేసి ధరల్ని నిర్ణయించబోతున్నాం. నీతులు చెప్తున్న జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన మద్యం అక్రమాలపై చర్చకు సిద్ధమా? కల్లు గీత కార్మికులకు కేటాయించిన షాపులకు త్వరలోనే దరఖాస్తులు స్వీకరిస్తాం. అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు జరిగింది. ప్రభుత్వంపై నమ్మకంతో 89,882మంది దరఖాస్తు చేసుకుని, దుకాణాలు ఏర్పాటు చేశారు. పునరావాసం కోసం అదనంగా 2 శాతం సెస్ అమలు చేస్తున్నాం. ఆదాయం పోయిందనే బాధతో జగన్ రెడ్డి దిక్కుమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోరు అని గుర్తుంచుకోండి.

## పేదలకు మేలు జరిగేలా మా అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి' అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచ డానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరుగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతా మంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్‌కు పోదాం. గుల్ఫాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరు జ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పని చేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేదామని పిలుపునిచ్చారు.

# భారంగా విద్యుత్ బిల్లులు!

(మొదటిపేజీ తరువాయి)

మేనిఫెస్టో (ఆరవ పేజీలో) హామీనిచ్చి అధికారానికి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలి. సర్దుబాటు చార్జీలు విద్యుత్ వాడకానికి సంబంధించినవే. అంతకన్నా ముఖ్యంగా రెండున్నరేళ్ల క్రితం వాడిన కరెంటుకు ఇప్పుడు చెల్లించాలనడం దారుణం. కూటమి సర్కారు చార్జీలను నియ ంత్రించడం కాదు సరి కదా మరింత విశృంఖలం గావిస్తున్నది. బిల్లుల భారం తగ్గించడం గాక పెనుభారం మోపుతోంది. ఏలినవారు విజ్ఞతతో యోచించి ప్రతిపాదిత 'సర్దుపోటు'ను ఉపసంహరించడం అందరికీ శ్రేయస్కరం! సర్దుబాటు చార్జీల మూలంగా యూనిట్‌కు రూ.1.27 మాత్రమే భారం పడుతుందని డిస్కాముల వివరణ పత్రం పేర్కొన్నది. రాష్ట్ర వ్యాప్త విద్యుత్ వినియోగం, సర్దుబాటు చార్జీ సగటు లెక్కించి ఆ మొత్తం తేల్చేశారు. కానీ వాస్తవానికి సర్దుబాటు చార్జీలను ఆయా త్రైమాసికాలనుబట్టి, ఆయా డిస్కాములు ఎంత చొప్పున వసూలు చేయవచ్చునో ఇ.ఆర్.సి నిర్ణయిస్తుంది. ఆ ప్రకారం అది ఒక్కో డిస్కాముకు ఒక్కో త్రైమాసికానికి యూనిట్‌కు ఒక్కో విధంగా ఉంటుంది. ఈ మాత్రం లాజిక్ కూడా లేకుండా ప్రజలను మభ్య పుచ్చేందుకు ప్రభుత్వ రంగంలోని డిస్కాములు యత్నించడం దారుణం. అంతేగాక ఇది పేదలకు పెనుభారం. ప్రస్తుతం వున్న టారిఫ్ ప్రకారం రోజుకు ఒక్క యూనిట్ మించకుండా (నెలకు 30 యూనిట్లు) వాడే నిరుపేదలు ఒక్కో యూనిట్‌కు ఇంధన చార్జీగా రూ.1. 90, అదే నెలకు 400 యూనిట్లకు పైబడి వాడే సంపన్నులు యూనిట్‌కు రూ. 9.75 చొప్పున చెల్లించాలి. డిస్కాముల వివరణలో పేర్కొన్న సర్దుబాటు రూ.1.27 మాత్రమే అనుకున్నా నిరుపేదల ఇంధన చార్జీకి అదనంగా 67 శాతం చెల్లించాలి. అదే సంపన్నులకు మాత్రం అది 13 శాతమే! మొత్తం విద్యుత్ సంస్కరణల మాటున జరిగేవి ఇలాంటి మాయాజాలాలను ప్రజలు గుర్తించాలి. 11 వేల కోట్లకు పైగా సర్దుబాటు చార్జీ కూడా ఈ వరుసలోనే ఉందని వార్తలొచ్చాయి. అంటే మొత్తం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు చెల్లించాలన్నమాట. ఇప్పటికే అధిక ధరలు, తరుగుతున్న ఆదాయాలతో సతమతమవుతున్న ప్రజానీకం పులి మీద పుట్రలా పడిన విద్యుత్ భారాన్ని ఎలా చెల్లించగలం అని ఆందోళన చెందుతున్నారు. జనం గందరగోళ పడుతుండగా ఈ సర్దుబాటు చార్జీలకు ఇప్పటి ప్రభుత్వానికి సంబంధం లేదని డిస్కాములు అక్టోబర్ 1న సుదీర్ఘ వివరణ ఇచ్చాయి. ట్రూ అప్, ఎఫ్‌పిపిసిఎ వంటి పేరుతో ఎప్పుడో వాడుకున్న కరెంటుకు ఇప్పుడు చార్జీ వసూలు చేయడమేమిటి? వాటిని రద్దు చేయండి' అని ప్రజలు చాలా ఏళ్లుగా ఆందోళన చేస్తున్నా పాలకులు వెనక్కు తగ్గడంలేదు. రాష్ట్రంలో ఎవరు అధికారంలోవున్నా ఈ విషయంలో మాత్రం మార్పు లేదు. సర్దుబాటు చార్జీలను నిర్ణయించి, ఆ మొత్తాన్ని వినియోగదార్ల నుండి ఎప్పుడు ఎన్ని వాయిదాల్లో వసూలు చేయాలో ఇఆర్‌సి ఉత్తర్వులిస్తుంది. కాబట్టి ఈ మొత్తం పక్రియ ఒక త్రైమాసికం పూర్తయిన వెంటనే నిర్దిష్ట గడువులోగా పూర్తి కావాలి. అధికారం ఏ పార్టీ చేతిలోవున్నా విద్యుత్ భారాలు, ఆ విధానాలూ అలాగే కొనసాగుతున్నాయి!ఒప్పందాలు కుదుర్చుకున్న ప్లాంట్ల నుండి రాష్ట్రంలో డిమాండ్‌కు తగినంత విద్యుత్ సరఫరా కావడం లేదంటూ ఓపెన్ మార్కెట్‌లో అధిక ధరకు పవర్ ఎక్స్ఛేంజి నుండి డిస్కాములు భారీగా కొనుగోలు చేశాయి.

# ఏకాగ్రత, సాధన, తర్ఫీదుతో విజయాలు సాధ్యం

## 68వ అంతర్ జిల్లాల రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తూ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ సూచన





**రాజమహేంద్రవరం, అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక):** ఏకాగ్రత, సాధన, తర్ఫీదు ఉంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధ్య మవుతాయని రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు. ఏపీ పాఠశాల విద్యా శాఖ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో సంపత్ నగర్‌లోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 68వ ఏపీ అంతర్ జిల్లాల రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ 2024–25ను శనివారం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభకు రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ టీ.కే.విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. సభలో బలరామ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 13 జిల్లాల నుంచి తల్లి తండ్రులు ఎంతో నమ్మకంతో తమ పిల్లలను రైఫిల్ షూటింగ్ పోటీల కోసం ఇంత దూరంలోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ నకు పంపించడం అభినందనీయమని, ఆ మేరకు తల్లి తండ్రుల నమ్మకాన్ని నిలబెట్టి పోటీలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. స్పోర్ట్స్ గేమ్స్‌లో విజయం సాధిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు.ఆ దిశగా అడుగులు వేసేందుకు సంకల్ప బలం



చూపా లని కోరారు. మూడు రోజుల పాటు జరిగే ఈ రైఫిల్ టోర్నమెంట్‌కు ఆతిథ్య మిచ్చిన రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డిని ఆయన అభినందించారు. తూర్పు గోదావరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి ఎస్.ఆర్.కె.వి.స్వామి మాట్లాడుతూ ఈ రైఫిల్ టోర్నమెంట్ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్ 14,17, 19 ఏళ్ల బాలురు, బాలికల విభాగంలో ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.ఇక్కడ ఎంపికైన విజేతలు మధ్యప్రదేశ్, భోపాల్‌లో జరిగే జాతీయ పోటీలకు అర్హత సాధిస్తారని చెప్పారు. అధ్యక్షత వహించిన డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ పిల్లలుక్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో రాణించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుం టారని తెలిపారు. తమ రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్‌లో నాణ్యమైన విద్యతో వ్యక్తిత్వ వికాసానికి వీలుగా ఆర్చరీ, హార్స్ రైడింగ్, రైఫిల్ షూటింగ్, మార్షల్ ఆర్ట్స్ వంటి క్రీడలను ప్రవేశ పెట్టి క్రీడా రంగానికి ఊతమిస్తున్నామని పేర్కొన్నారు. తమ పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థి స్వీయ ప్రతీభతో ఐఎఎస్, ఐపీఎస్ అయ్యేందుకు కంకణ బద్ధులమై ఉన్నామని స్పష్టం చేశారు. లేత రెక్కల విద్యార్థుల భుజాలకు అరబస్తా పాఠ్యపుస్తకాలు భారం కాకుండా ఉండాలని, అందుకు వీలుగా ల్యాప్ టాప్, పెన్ డ్రైవ్‌తో పాఠాలను సులభతరం చేశా మని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసు దేవరావు, క్రీడా సమాఖ్య సహాయ కార్యదర్శి రాధా కృష్ణ, ఉప విద్యాశా ఖాధికారి నారాయణ,





రాజానగరం సీఐ వీరయ్యగౌడ్, రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ టీ.స్వరూప్ రెడ్డి, ప్రిన్సిపాల్ టి.వి.డి. చంద్ర శేఖర్, సంపత్ నగర్ ఎంపీటీసీ సదానంద కిశోర్, తిరుమల నాధుని నాని, చిన బాబు, నల్లా దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధే డబుల్ ఇంజిన్ సర్కారు లక్ష్యం

## వైసీపీ హయాంలో పక్కదారి పట్టిన నిధులు
## బాధ్యతలు చేపట్టిన భాజపా నేత లంకా దినకర్





**విజయవాడ, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** గత ఐదేళ్లలో వైకాపా హయాంలో కేంద్ర నిధులు పక్కదారి పట్టించారని భాజపా నేత లంకా దినకర్ విమర్శించారు. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. స్వర్ణాంధ్ర సాధనకు అందరం కలిసి కృషి చేస్తామన్నారు. 20 సూత్రాలు అందరికీ తెలిసేలా అన్ని కలెక్టరేట్ల వద్ద ఉంచుతామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా రాష్ట్రానికి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు వెంట తామంతా నడుస్తామని చెప్పారు. అర్హులైన అందరికీ పథకాలు అందించేందుకు సీఎం కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా డబుల్ ఇంజిన్ సర్కారు పనిచేస్తోందని లంకా దినకర్ తెలిపారు.





# చేరికలతో జనసేనపై విశ్వాసం పెరిగింది

- పవన్ సమక్షంలో జనసేనలో చేరికలు
- గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం.. పవన్ కళ్యాణ్ వెల్లడి..

**మంగళగిరి, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** జనసేనలో చేరికలు తమపై విశ్వాసాన్ని మరింత పెంచాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన పార్టీలో వైసీపీ నుంచి నాయకులు చేరారు. శనివారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పలువురు నాయకులు ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ముద్రగడ పద్మనాభం కుమార్తె,రాజమండ్రికి చెందిన క్రాంతి దంపతులు, అమలాపురంకి చెందిన కల్వకొలను తాతాజీ, గుంటూరుకు చెందిన చందు సాంబశివరావు పార్టీలో చేరారు. వీరికి పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గుంటూరు నగరపాలక సంస్థ కార్పొరేటర్లు నిమ్మల వెంకట రమణ, సంకూరి శ్రీనివాసరావు, ఇర్రి ధనలక్ష్మి,అయిశెట్టి కనకదుర్గ పార్టీలో చేరారు. జగ్గయ్యపేట మున్సిపాలిటి కౌన్సిలర్లు కొలగాని రాము, కాశీ అనురాధ, తుమ్మల ప్రభాకర్ రావు, కాటగాని శివ కుమారి, తన్నీరు నాగమణి , సాధు పాటి రాజా, పాకలపాటి సుందరమ్మ, షేక్ సిరాజున్, మోరే సరస్వతి, పండుల రోశయ్య, కోఆప్షన్ మెంబర్లు చైతన్య శర్మ, ఖాదర్ బాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆకుల బాజీ, వీరయ్య చౌదరి పార్టీలో జాయిన్ అయ్యారు. పెదన నియోజకవర్గం నుంచి ఎంపీటీసీ జక్కా ధర్మారాయుడు తోపాటు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు, నాయకులు పార్టీలో చేరారు.

## పివి సింధుకు మరో ఏడాది పాటు

# వెసలుబాటు

## ఆన్‌డ్యూటీ కాలాన్ని పొడిగించిన ప్రభుత్వం



**అమరావతి,అక్టోబర్ 19(అంధ్రపత్రిక):** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని మరో ఏడాది పొడిగించింది. ఆసియా, కామన్‌వెల్త్ క్రీడలతో పాటు 2025–26లో వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ నిమిత్తం పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని పొడిగించింది. వచ్చే ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఓడీని పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు 2016 ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. దీంతో అప్పటి తెలుగు ప్రభుత్వాలు పీవీ సింధును ఘనంగా సన్మానించడంతో పాటు నజరానా ప్రకటించాయి. గ్రూప్–1 హోదాతో ప్రభుత్వ ఉద్యోగం కూడా ఆఫర్ చేశాయి. అయితే ఏపీలో ప్రభుత్వ ఉద్యోగం చేసేందుకు పీవీ సింధు సుముఖత వ్యక్తం చేశారు.

## పోలీస్ కస్టడీకి మాజీ ఎంపి

# నందిగం సురేశ్



**మంగళగిరి, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసు కస్టడీకి తరలించారు. వెలగపూడిలో మరియమ్మ అనే మహిళ హత్య కేసులో నందిగం సురేష్ నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా గుంటూరు జైలులో ఉన్న సురేష్‌ను కస్టడీకి ఇవ్వాలని తుళ్లూరు పోలీసులు పిటిషన్ వేయగా.. మంగళగిరి కోర్టు అనుమతించింది. దీంతో తుళ్లూరు పోలీసులు నందిగం సురేష్‌ను గుంటూరు జిల్లా జైలు నుంచి తుళ్లూరుకు తరలించారు. తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రెండు రోజులపాటు నందిగం సురేష్‌ను పోలీసులు విచారించనున్నారు. అనంతరం సోమవారం మధ్యాహ్నంలోపు గుంటూరు జిల్లా జైలుకు తరలిస్తారు.



అమరావతిలో రాజధాని పనులను పున:ప్రారంభించిన సీఎం చంద్రబాబు

చివరకు విధి దాని మార్గాన్ని కనుగొంది

నిర్లక్ష్యానికి గురైన అమరావతి నేడు పుంజుకుంది

ఏపీ ప్రజలకు నా అభినందనలు -చంద్రబాబు



## మాజీ ఎంపి ఎంవివి ఇంట్లో

# ఇడి సోదాలు

**విశాఖపట్టణం, అక్టోబర్ 19 (ఆంధ్రపత్రిక):** మాజీ వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మధురవాడ భూమి కొనుగోలు కేసులో తనిఖీలు చేపట్టిన అధికారులు ఏకకాలంలో పలు చోట్ల సోదాలు చేస్తున్నారు. విశాఖ లాసన్స్‌బే కాలనీలోని ఎంవీవీ ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మాజీ ఎంపీ సత్యనారాయణతోపాటు ఆయన ఆడిటర్ జీవీ నివాసంలోనూ సోదాలు సాగుతున్నాయి. హైగ్రీవా ఇన్‌ఫ్రాటెక్, కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాల్లోనూ ఈడీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. రూ.12.5 కోట్ల లావాదేవీలకు సంబంధించిన వ్యవహారంలో ఎంవీవీపై ఈడీ ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేసు విచారణలో భాగంగా ఈడీ బృందాలు సోదాలు చేపట్టాయి. మరోవైపు హైగ్రీవా ఇన్‌ఫ్రాటెక్ ఓనర్ రాధా రాణి, కంపెనీ ఎండీ జగదీశ్వరుడు ఇళ్లల్లో నూ తనిఖీలు చేస్తున్నారు. 2006–2008 మధ్య జరిగిన లావాదేవీలపై ఈడీ కేసు నమోదు చేయ గా.. తాజాగా ఎంవీవీ ఆడిటర్ వెంకటేశ్వరరా వుతో పాటు గ్దదె బ్రహ్మాజీ ఇళ్లల్లోనూ సోదాలు చేస్తున్నారు. అధికారులు ఎంవీవీ ఇంటికి తాళాలు వేసి మరీ తనిఖీ చేపట్టారు.

# కృష్ణమ్మ చెంత భారీ డ్రోన్ షోకు ఏర్పాట్లు

- ఈ నెల 22న సాయంత్రం 6.30 గం. నుంచి 8 గం. వరకు సాంస్కృతిక సంరంభం.
- అయిదు వేలకు పైగా డ్రోన్లతో రికార్డుస్థాయి డ్రోన్ షోకు కసరత్తు.
- లేజర్ బీమ్ షో, మ్యూజిక్ బ్యాండ్, బాణసంచా వెలుగు జిలుగులు కూడా.
- డ్రోన్ సమ్మిట్-ప్రత్యేక కార్యక్రమాల విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి.
- జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా
- కార్యక్రమానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు



**విజయవాడ,అక్టోబరు 19 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రాన్ని డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22,23 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సదస్సు నిర్వహించనుందని.. ఇందులో భాగంగా 22వ తేదీ సాయంత్రం 6.30 గం. నుంచి 8 గం. వరకు కృష్ణమ్మ ఒడ్డున కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనుందని.. అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాల విజయవంతానికి కృషిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా ఆదేశించారు. డ్రోన్ సదస్సు-భారీ డ్రోన్ షోపై శనివారం కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, సీపీ ఎస్‌వీ రాజేశేఖరబాబు.. ఉన్నతాధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఈ నెల 22,23న రెండురోజుల పాటు సదస్సు జరుగుతుందని.. అదే విధంగా 22వ తేదీ సాయంత్రం పున్నమిఘాట్–బబ్బూరి గ్రౌండ్స్ వరకు కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమం రగనుందన్నారు. ఇందులో భాగంగా దేశంలో గతంలో ఎన్నడూలేని విధంగా అయిదువేలకు పైబడి డ్రోన్లతో భారీ డ్రోన్‌షో ఉంటుందని.. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వి–అన్‌బీటబుల్, లేజర్ బీమ్ షో, గ్రాండ్ ఫైర్ వర్క్స్, మ్యూజిక్ బ్యాండ్ తదితర ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమం సాఫీగా జరగడానికి నియమించిన ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రితో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రితో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, డెలిగేట్స్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు హాజరుకానున్న నేపథ్యంలో ప్రతి అంశంపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు రాజశేఖరబాబు తెలిపారు. సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీసీపీ ఏబీటీఎస్ ఉదయరాణి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సమన్వయ సమావేశం అనంతరం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, సీపీ ఎస్‌వీ రాజశేఖ రబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర తదితరులు బబ్బూరి గ్రౌండ్స్‌తో పాటు పున్నమిఘాట్ ప్రాంతాలను పరిశీలించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com